Bhavani Publication Trust
https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు
The people's Verdict
తెలుగు జాతీయ దినపత్రిక

రిపోర్టర్లు కావలెను
అధునాతన సాంకేతికతతో..
ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందుకు
మీ ముందుకు వచ్చిన
ప్రజా టెలివిజన్
యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు
రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు.
నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..
సంప్రదించండి: 8309979541, 9494659622
PRAJA TELEVISION
The People's Favour
మా యూట్యూబ్ చానల్‌ను సపోర్ట్ చేయండి
8309979541
ప్రజా టెలివిజన్
తాజా వార్తలు, అప్‌డేట్,
లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్

సంపుటి : 25 | సంచిక : 158 | హైదరాబాద్ | శుక్రవారం 13 జూన్ 2025 | పేజీలు : 8 | వెల : రూ. 1/-
Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR

# విహంగ విస్ఫోటం

## కుప్పకూలిన ఎయిరిండియా విమానం 265 మంది మృతి

- అందులోని 229 మంది ప్రయాణికులు.. 12 మంది సిబ్బంది దుర్మరణం
- వైద్యకళాశాల సముదాయంపై పడటంతో మరో 24 మంది మృత్యువాత
- మృతుల్లో గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపాణీ
- విమానం నుంచి ప్రాణాలతో బయటపడింది ఒక్కరే
- లండన్‌కు బయల్దేరిన నిమిషాల్లోనే దుర్ఘటన









**అహ్మదాబాద్, జూన్ 12**

గగనంలో ఘోరం.. గుజరాత్‌లోని అహ్మదాబాద్ నుంచి లండన్‌కు బయల్దేరిన ఎయిరిండియా బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ విమానం గురువారం కుప్పకూలి మంటల్లో దగ్ధమైంది. మధ్యాహ్నం 1.38 గంటలకు టేకాఫ్ అయిన విమానం ఇంకా విమానాశ్రయానికి దగ్గర్లో ఉన్నప్పుడే ఏదో సమస్య తలెత్తడంతో పైలట్లు పూర్తిస్థాయి అత్యవసర పరిస్థితిని ప్రకటించే 'మేడే కాల్' ఇచ్చారు. అది అకస్మాత్తుగా కిందికి దిగిపోవడం మొదలైంది. పైలట్లతో సంప్రదించడానికి గగనతల రద్దీ నియంత్రణ (ఏటీసీ) విభాగం ప్రయత్నించినప్పటికీ స్పందన రాలేదు. తిరిగి సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకునేందుకు ప్రయత్నించిన ఏఐ171 విమానం.. అత్యంత తక్కువ ఎత్తుకు వచ్చి, కొన్ని సెకన్లలోనే విమానాశ్రయ వెలుపల మేఘానీనగర్‌లో వైద్యులు, నర్సింగ్ సిబ్బంది నివాస ప్రాంతం వద్ద కూలిపోయింది. అగ్నిగోళాన్ని తలపించేలా మంటలు చెలరేగాయి. దట్టమైన నల్లని పొగలు అలముకున్నాయి. దుర్ఘటన జరిగినప్పుడు విమానంలో 230 మంది ప్రయాణికు లు, ఇద్దరు పైలట్లు సహా 12 మంది సిబ్బంది ఉన్నారు. వీరిలో ఒక్క ప్రయాణి కుడు గాయాలతో బయటపడగా మిగిలిన వారంతా ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపాణీ (68) కూడా ఉన్నారు. లండన్‌లో ఉంటున్న తన కుమార్తెను చూసేందుకు ఆయన వెళ్తున్నప్పుడు ఈ దుర్ఘటన జరిగింది. విమానం కూలిన ప్రాంతంలోని బీజే వైద్య కళాశాల మెడికోల వసతి గృహ సముదాయం బాగా ధ్వంసమై, 24 మంది మృత్యువాత పడ్డారని భావిస్తున్నారు. వారిలో ఎక్కువమంది మెడికోలు. మృతుల సంఖ్యను అధికారికంగా బయటపెట్టలేదు. ప్రమాద దృశ్యాన్ని మొబైల్ ఫోన్లో ఒకరు రికార్డు చేయగా అది

- మిగతా 2వ పేజీలో



## మృత్యుంజయుడు విశ్వాస్‌కుమార్



విమానంలో 11-ఏ సీటులో కూర్చొన్న విశ్వాస్‌కుమార్ రమేశ్ అనే ప్రయాణికుడు అనూహ్యరీతిలో ప్రాణాలతో బయటపడ్డారు. గుజరాత్‌లో ఉన్న తన కుటుంబాన్ని కలిసేందుకు బ్రిటన్ నుంచి విశ్వాస్ రాగా.. తిరుగు ప్రయాణంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ప్రమాదం అనంతరం రక్తపుమరకలతో నడుచుకుంటూ వచ్చి ఆయన అంబులెన్సు ఎక్కారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో అత్యవసర విభాగంలో చికిత్స అందిస్తున్నారు. విశ్వాస్ సోదరుడు కూడా ఆ విమానంలో ఉన్నప్పటికీ ఆయన ఆచూకీ తెలియరాలేదు. కాగా ప్రమాదంపై దర్యాప్తునకు పూర్తిగా సహకరిస్తున్నట్లు ఎయిరిండియా ప్రకటించింది. ప్రయాణికుల సమాచారం కోసం 1800 5691 444 నంబరుతో హాట్‌లైన్‌ను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు వెల్లడించింది. ప్రమాదం తర్వాత అహ్మదాబాద్ విమానాశ్రయాన్ని కొన్నిగంటలపాటు మూసివేశారు. దాంతో కోల్‌కతా నుంచి చేరాల్సిన ఇండిగో విమానం తిరిగి వెనక్కిమళ్లింది. రాత్రి విమానాశ్రయాన్ని తెరిచారు. సహాయక చర్యల పర్యవేక్షణకు దిల్లీ, అహ్మదాబాద్‌లలో కంట్రోల్‌రూంలు ఏర్పాటుచేశారు. ఘటనపై దర్యాప్తునకు బ్రిటన్ సయితం ఒక బృందాన్ని పంపించింది.

# పోచంపల్లి వస్త్రాలు.. సాంస్కృతిక చిహ్నాలు

## మరింత ప్రాచుర్యం కల్పించేందుకు చర్యలు

### రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ



**ప్రజాతీర్పు ప్రతినిధి, నల్గొండ**

పోచంపల్లిలో తయారయ్యే ఇక్కత్ వస్త్రాలు కేవలం చేనేత ఉత్పత్తులు మాత్రమే కాదని.. అవి దేశానికి సాంస్కృతిక చిహ్నాలని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ ప్రశంసించారు. వీటికి మరింత ప్రాచుర్యం, మార్కెటింగ్ సదుపాయాలు కల్పించే దిశగా అహ్మదాబాద్‌లోని ఎన్ఐడీ, ఐఐటీల సహకారంతో అధ్యయనం చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. గవర్నర్ తన సతీమణి సుధాదేవ్‌వర్మతో కలిసి గురువారం భూదాన్‌పోచంపల్లికి విచ్చేశారు. భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి వారి వెంట ఉన్నారు. గవర్నర్ దంపతులు ముందుగా టూరిజం పార్కు పక్కనే ఉన్న వినోబా భావే మందిరం వీధిలో ఉన్న చేనేత కార్మికుల ఇళ్లకు వెళ్లి.. వారి జీవన స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఇక్కత్ మ్యూజియానికి వెళ్లి.. మగ్గాలపై కార్మికులు పనిచేస్తున్న తీరును పరిశీలించారు. తర్వాత సమావేశ మందిరంలో చేనేత కార్మికులతో ముఖాముఖి సమావేశం నిర్వహించారు. 'మా స్వస్థలం త్రిపురలో ఉన్నప్పుడు పోచంపల్లి ఇక్కత్ వస్త్రాల గురించి తరచూ వినేవాళ్లం. ఇక్కడి

- మిగతా 2వ పేజీలో

# ఆర్థిక ఆరోగ్య భద్రతలో సీఏల పాత్ర కీలకం

## జాతీయ సదస్సులో ఉప ముఖ్యమంత్రి భట్టి



భవిష్యత్తులో వ్యాపారాలు, సంస్థలు, ప్రభుత్వాల ఆర్థిక ఆరోగ్య భద్రతలో ఛార్టెర్డ్ ఎకౌంటెంట్‌లు (సీఏలు) కీలకపాత్ర పోషిస్తారని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఛార్టెర్డ్ ఎకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ఐసీఏఐ) హైదరాబాద్ శాఖ ఆధ్వర్యంలో గురువారం మాదాపూర్ శిల్పకళావేదికలో సీఏ విద్యార్థుల జాతీయ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భట్టి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. "దేశంలోని ఇతర రాష్ట్రాలతోనే కాకుండా ప్రపంచంలోని అభివృద్ధి చెందిన దేశాలతో రాష్ట్రం పోటీ పడుతోంది. అభివృద్ధిలో దూసుకెళ్తున్న తెలంగాణ దేశవ్యాప్తంగా బయటకు వస్తున్న సీఏ విద్యార్థుల్లోనూ ముందంజలో నిలుస్తోంది. సీఏ విద్యార్థులకు రాష్ట్రంలో అవకాశాలు పుష్కలం. సీఏల విలువైన ఆస్తి నిజాయతీ. మీ పని ఎప్పుడూ నైతికత, సమన్యాయం బాధ్యతలను ప్రతిబింబించాలి. 1949లో పార్లమెంటు చట్టంతో స్థాపించిన ఐసీఏఐ ఆర్థిక క్రమశిక్షణ, వృత్తిపరమైన విలువలు, ప్రజా విశ్వాసానికి నిలువెత్తు నిదర్శనం. సీఏ కావడమంటే పరీక్షల్లో ఉత్తీర్ణులు కావడమేకాదు.. నిరంతర అభ్యాసం, అనుభవం, వ్యక్తిత్వవికాసంతో కూడిన ఒక ప్రయాణం. మీరు అభివృద్ధిలో భాగస్వాములు.. ప్రజల నమ్మకానికి సంరక్షకులు.. భారత్ నేడు 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థికవ్యవస్థగా

- మిగతా 2వ పేజీలో

# వరదల నిర్వహణకు పటిష్ఠ వ్యవస్థ అవసరం

## రాష్ట్రమంతా హైదరాబాద్ తరహా ఏర్పాట్లు ఉండాలి

### విపత్తుల విభాగం బలోపేతానికి ఉన్నతస్థాయి కమిటీ

### సమీక్షలో రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి




# నియామక ప్రక్రియలపై నమ్మకం పెంపొందాలి

## ఆ దిశగా పబ్లిక్ సర్వీస్ కమిషన్లు సంస్కరణలు తేవాలి

### జాతీయ సదస్సులో యూపీఎస్సీ ఛైర్మన్ అజయ్‌కుమార్



**ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్**

ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ ప్రక్రియలో మరింత నమ్మకం, జవాబుదారీతనం పెంపొందించేలా రాష్ట్రాల పబ్లిక్ సర్వీస్ కమిషన్లు(పీఎస్సీలు) సంస్కరణలు అమలుచేయాల్సిన అవసరం ఉందని యూపీఎస్సీ ఛైర్మన్ అజయ్‌కుమార్ అభిప్రాయపడ్డారు. సాంకేతికతను విస్తృతంగా వినియోగించడం ద్వారా నియామకాల్లో కొత్తగా ఎదురవుతున్న సమస్యలకు పరిష్కారాలు కనుగొనాలని నిర్దేశించారు. న్యాయవివాదాలు రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో వివిధ కేసుల్లో న్యాయస్థానాలు ఇచ్చిన తీర్పులతో యూపీఎస్సీ డేటాబేస్ రూపొందించిందని, రాష్ట్రాలు దాన్ని

- మిగతా 2వ పేజీలో

# విహంగ విస్ఫోటం

(మొదటి పేజీ తరువాయి)

నిమిషాల్లో వైరల్ అయింది. ప్రమాదంపై రాష్ట్రపతి, ప్రధాని సహా పలువురు ప్రముఖులు దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. 'విమాన ప్రమాదాల దర్యాప్తు మండలి' (ఏఏఐబీ) ద్వారా విచారణకు ప్రభుత్వం ఆదేశించింది. కేంద్ర హెూంమంత్రి అమిత్‌షా, పౌర విమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్‌నాయుడు హుటాహుటిన ప్రమాద స్థలికి చేరుకుని సహాయక చర్యలు పర్యవేక్షించారు. మృతదేహాలు గుర్తుపట్టలేనంతగా కాలిపోయాయి. దీంతో డీఎన్ఏ పరీక్ష ద్వారా వాటిని గుర్తించి, కుటుంబ సభ్యులకు అప్పగించాలని నిర్ణయించినట్లు అమిత్ షా చెప్పారు. రాత్రి పొద్దుపోయే సమయానికి 265 మృతదేహాలను ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చారు. అహ్మదాబాద్‌లో లోహ విహంగాలు ఇంత భారీ ప్రమాదానికి గురికావడం ఇది రెండోసారి. 1988 అక్టోబరు 19న ఇండియన్ ఎయిర్‌లైన్స్ విమానం ఈ విమానాశ్రయంలో దిగుతూ కుప్పకూలగా దానిలో ఉన్న 130 మందీ మృత్యువాత పడ్డారు.



**625 అడుగుల ఎత్తులో ఉండగా..**

'ఫ్లైట్ రాడార్ 24' ప్రకారం లండన్ విమానం 625 అడుగుల ఎత్తులో ఉండగా ఏటీసీతో సంబంధాలు తెగిపోయాయి. మధ్యాహ్నం 1.39 సమయంలో పూర్తిగా కిందికి దిగిపోతూ మొదట ఓ చెట్టును ఢీకొన్నట్లు ప్రాథమికంగా భావిస్తున్నారు. విమానంలో ఒక భాగం ఓ ఐదంతస్తుల భవంతిని ఢీకొట్టింది. ఆ సమయంలో పేలుడులాంటి శబ్దం వినిపించిందని, అప్పుడే విమానానికి, భవనానికి మంటలు అంటుకున్నాయని ప్రత్యక్ష సాక్షి తెలిపారు. ఈ బోయింగ్ డ్రీమ్ లైనర్‌లో 300 మంది ప్రయాణించవచ్చు. ఇది 11 ఏళ్లుగా సేవలు అందిస్తోంది. 6,817 కిలోమీటర్ల ప్రయాణం కావడంతో విమానంలో 1,25,000 లీటర్ల పైచిలుకు ఇంధనం ఉంది. దీనికి మంటలు అంటుకోవడంవల్ల ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉందని, విపరీతమైన వేడి కారణంగా ఇంకెవరూ ప్రాణాలతో మిగిలే అవకాశం లేదని అమిత్‌షా చెప్పారు. దుర్ఘటనలో మరికొన్ని భవనాలూ దెబ్బతిన్నాయి. కొన్నింటికి మంటలు వ్యాపించాయి. కార్లు సహా పలు వాహనాలు కాలిపోయాయి. ఘటనా స్థలానికి అగ్నిమాపక శకటాలు, ఎన్డీఆర్ఎఫ్ బలగాలను తరలించారు. మృతుల కుటుంబ సభ్యులను అహ్మదాబాద్‌కు తీసుకువెళ్లేందుకు దిల్లీ, ముంబయి నుంచి ఒక్కో ప్రత్యేక విమానాన్ని ఎయిరిండియా ఏర్పాటు చేసింది.

**రూ.కోటి చొప్పున పరిహారం**

ప్రమాద ఘటనపై ఎయిరిండియా ఛైర్‌పర్సన్, టాటా సన్స్ గ్రూపు ఛైర్మన్ ఎన్.చంద్రశేఖరన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఒక్కో కుటుంబానికి రూ.కోటి చొప్పున పరిహారం చెల్లిస్తామని ప్రకటించారు. "ప్రమాద ఘటన తీవ్రంగా కలచివేసింది. ఆ బాధను వ్యక్తపరచడానికి మాటలు కూడా రావడం లేదు. ప్రమాదంలో ప్రియమైనవారిని కోల్పోయిన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి. ఈ విషాదంలో ప్రాణాలు కోల్పోయిన ప్రతి వ్యక్తి కుటుంబానికి గ్రూపు తరఫున రూ.కోటి చొప్పున అందజేయనున్నాం. గాయపడిన వారి వైద్య ఖర్చులను కూడా మేమే భరిస్తాం. వారి సంరక్షణ బాధ్యత కూడా మాదే. బీజే మెడికల్ హాస్టల్ నిర్మాణానికి మా వంతుగా తోడ్పాటు అందిస్తాం" అని చంద్రశేఖరన్ పేర్కొన్నారు.

**పైలట్‌కు సుదీర్ఘ అనుభవం**

ప్రమాదానికి గురైన విమానానికి కెప్టెన్‌గా సుమిత్ సబర్వాల్, ఫస్ట్ ఆఫీసర్‌గా క్లైవ్ కుందర్ వ్యవహరించినట్లు పౌర విమానయాన డైరెక్టరేట్ జనరల్ (డీజీసీఏ) తెలిపింది. సుమిత్‌కు 8,200 గంటలు, కుందర్‌కు 1,100 గంటల పాటు విమానాలను నడిపిన అనుభవం ఉన్నట్లు వెల్లడించింది. ప్రమాదానికి కారణాలు తెలుసుకునేందుకు బ్లాక్‌బాక్స్ కోసం అన్వేషిస్తున్నారు. దీనిలో ఉండే ఫ్లైట్ డేటా రికార్డర్, కాక్‌పిట్ వాయిస్ రికార్డర్‌లను విశ్లేషిస్తే ఈ ప్రమాదం ఎందువల్ల జరిగిందో, ముఖ్యంగా చివరి క్షణాల్లో ఏమైందో తెలుస్తుంది.

## విమాన ప్రమాద ఘటన దురదృష్టకరం

- మెడికల్ విద్యార్థులు చనిపోవడం బాధాకరం
- ఐ వి ఎఫ్ రాష్ట్ర నాయకుడు కొమురవెల్లి దేవేందర్ గుప్త

ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్



అహ్మదాబాద్ లో కూలిన విమానం సంఘటన అత్యంత దిగ్భ్రాంతికరమని ఐవిఎఫ్ రాష్ట్ర నాయకుడు కొమురవెల్లి దేవేందర్ గుప్తా ఆవేదన వ్యక్తం చేశారు. అహ్మదాబాద్‌లో 242 మందితో కూడిన ఎయిర్ ఇండియా విమానం బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ (విమానం ఏ1171) 232 మంది ప్రయాణికులతో బయలుదేరిందని, 5 నిముషాల లో వీరి విమానం కూలిపోడం దురదృష్టకమైన సంఘటనని వీరిలో 10 మంది సిబ్బంది ఉన్నారని మొత్తం 242 మంది మృత్యువాత పడ్డారని చెప్పారు. విమానంలో సాంకేతిక లోపాలతో ఈ ప్రమాద ఘటన జరిగి ఉండవచ్చని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. విమానం మెడికల్ కళాశాలపై దూసుకు వెళ్లడం మరింత బాధను కలిగించిందని అన్నారు చనిపోయిన విమాన ప్రయాణికులలో గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపాని మరణించడం బాధాకరమని మరణించిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని పేర్కొన్నారు.

## సుస్థిరాభివృద్ధి.. పర్యావరణ పరిరక్షణే ధ్యేయం

సుస్థిర అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా పలు విధానాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. మాదాపూర్ హెచ్‌ఐసీసీలో కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సీఐఐ), గ్రీన్ కో సంయుక్త ఆధ్వర్యంలో 14వ గ్రీన్ కో సమ్మిట్‌ను గురువారం నిర్వహించగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. "ప్రపంచవ్యాప్తంగా కర్బన ఉద్గారాల ఉత్పత్తిలో మనది మూడో స్థానం. ప్యారిస్ ఒప్పందం కింద 2070 నాటికి నెట్ జీరో లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం. ఇది సాహసోపేత నిర్ణయం. ఇందులో భాగంగా 2030 నాటికి ఇంధన అవసరాల్లో 50శాతం పునరుత్పాదక వనరుల నుంచి తీర్చడానికి కట్టుబడి ఉన్నాం. గ్రీన్ కో ఛత్రం కింద వివిధ రంగాల్లో దేశవ్యాప్తంగా 1,500కుపైగా పరిశ్రమలు హరిత అనుకూల చర్యలు చేపట్టడం అభినందనీయం. క్లీన్ అండ్ గ్రీన్ పాలసీ 2025 ద్వారా 2030 నాటికి 20వేల మెగావాట్ల పునరుత్పాదక విద్యుత్ లక్ష్యం సాధించడంపై ప్రభుత్వం దృష్టి పెడుతోంది. ఇందిర సోలార్ జల్ వికాస్ పథకాన్ని రూ.12,600 కోట్లతో అమలు చేయడం ద్వారా 6 లక్షల ఎకరాలకు సౌరశక్తితో నడిచే నీటి పారుదల వ్యవస్థలను రూపొందిస్తాం. 2 లక్షల గిరిజన కుటుంబాలకు ప్రయోజనం చేకూరుతుంది. గ్రీన్‌కో రేటెడ్ పరిశ్రమల ద్వారా రూ.5,100 కోట్ల పొదుపు సాధ్యమైంది. అలాగే 194 మిలియన్ కిలోలీటర్ల నీటి సంరక్షణ, 5.7 మిలియన్ టన్నులకుపైగా కర్బన ఉద్గారాల తగ్గింపు, 600 మిలియన్ యూనిట్ల విద్యుత్ పొదుపు గ్రీన్‌కో కృషికి నిదర్శనం" అని శ్రీధర్‌బాబు అన్నారు.

# ఒక పథకానికి ఒక్క రోజులో 10వేల కోట్లు.. రికార్డే!

- ఎంత మంది పిల్లలున్నా తల్లికి వందనం అమలు
- నలుగురు పిల్లలున్న తల్లులు 20,053 మంది
- ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడి
- వైకాపా విషప్రచారం చేస్తోందని మండిపాటు
- శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే తోకలు కత్తిరిస్తానని హెచ్చరిక



ప్రజాతీర్పు ప్రతినిధి, అమరావతి

తల్లికి వందనం పథకం కింద గురువారం ఒక్కరోజే రూ.10వేల కోట్లు విడుదల చేయడం ప్రజలకు ఇచ్చిన హామీల్ని ఎన్ని ఇబ్బందులున్నా అమలుచేయాలన్న తమ సంకల్పానికి నిదర్శనమని చంద్రబాబు తెలిపారు. "ఈ పథకం కింద 67లక్షల మంది విద్యార్థులకు... ఈ ఏడాది రూ.10,091 కోట్లు వెచ్చిస్తున్నాం. దానిలో రూ.1,346 కోట్లు పాఠశాలల అభివృద్ధికి వెళుతుంది. గత ప్రభుత్వం 42,61,965 మందికి అమ్మఒడి అమలుచేస్తే... మేం 24,65,199 మందికి అదనంగా ఇస్తున్నాం. వాళ్లు ఏడాదికి రూ.5,540 కోట్లు వెచ్చిస్తే మేం... రూ.8,745 కోట్లు ఖర్చుచేస్తున్నాం" అని ఆయన తెలిపారు. కూటమి ప్రభుత్వం సూపర్-6 హామీల్లో భాగంగా తల్లికి వందనం పథకాన్ని గురువారం నుంచి అమలు చేస్తున్న సందర్భంగా ఆయన ఉండవల్లిలోని తన నివాసంలో విద్యాశాఖ మంత్రి లోకేశ్‌తో కలసి విలేకర్లతో మాట్లాడారు.

**నలుగురు పిల్లలున్నా...**

నలుగురు పిల్లలున్నా పథకం వర్తింపజేస్తున్నామని సీఎం తెలిపారు. నలుగురు పిల్లలున్న తల్లులు 20,053 మంది ఉన్నారని, వారి పిల్లలు 80,212 మందికీ పథకం అందిస్తున్నామని చెప్పారు. ఈ పథకం తాను చెబుతున్న జనాభా నిర్వహణ (పాపులేషన్ మేనేజ్‌మెంట్) దిశగా కీలకమైన ముందడుగుగా పేర్కొన్నారు. "జపాన్‌లో జనాభా తగ్గిపోవడం వల్ల 90 లక్షల ఇళ్లు ఖాళీగా ఉన్నాయి. భారత్‌లోనూ మరణాల సంఖ్యకు తగ్గట్టుగా జననాలు లేవు. సంతానసాఫల్య రేటు 2.1% ఉంటేనే జనాభా సమతుల్యత సాధ్యమవుతుంది. కానీ ప్రస్తుతం అది 1.9కి వచ్చేసింది. మన రాష్ట్రంలో 1.5 ఉంది. ఒకప్పుడు కుటుంబ నియంత్రణ చేయాలన్నాం. ఇప్పుడు జనాభా పెంచాలని చెబుతున్నాం. ఆదాయం లేనప్పుడు ఎక్కువమంది పిల్లల్ని పెంచలేమన్న భావనలో కొందరు ఉన్నారు. అలాంటివారికి వెసులుబాటు కల్పించేలా ఎంతమంది పిల్లలుంటే అందరికీ తల్లికి వందనం అమలుచేస్తున్నాం" అని తెలిపారు.

**వాళ్లతో మాకు పోలికేంటి?**

సంక్షేమపథకాల అమల్లో వైకాపా ప్రభుత్వానికీ, తమ ప్రభుత్వానికీ పోలికే లేదని ముఖ్యమంత్రి తెలిపారు.

గత ప్రభుత్వంతో పోలిస్తే ఎన్టీఆర్ భరోసా కింద రూ.12,370 కోట్లు అదనంగా ఖర్చు చేస్తున్నాం. వాళ్లు సంవత్సరానికి రూ.21,630 కోట్లు ఖర్చు పెడితే మేం... రూ.34వేల కోట్లు ఖర్చుపెట్టాం.

గత ప్రభుత్వం రైతులకు రూ.7,500 ఇస్తే... మేం రూ.14 వేలు (కేంద్రం ఇచ్చేదాంతో కలిపి రూ.20 వేలు) ఇస్తున్నాం. దీపం పథకం కింద ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. వాళ్లు ఇవ్వలేదు.

1,29,178 మంది మత్స్యకారులకు మేం రూ.259 కోట్లు సాయమందిస్తే... వాళ్లు 1,09,231 మందికి రూ.109 కోట్లే ఇచ్చారు.

వాళ్లు ఉద్యోగులకు సకాలంలో జీతాలు ఇవ్వకుండా ఏడిపించారు. మేం ఒకటో తేదీనే జీతాలిస్తున్నాం.

వాళ్లు 94 కేంద్రప్రభుత్వ పథకాల్ని నిర్వీర్యం చేస్తే మేం పునరుద్ధరించాం.

మేం ఏర్పాటుచేసిన అన్న క్యాంటీన్లను వాళ్లు రద్దు చేస్తే... అధికారంలోకి రాగానే 204 అన్నక్యాంటీన్లు పునరుద్ధరించాం. ఇప్పటివరకు 2 కోట్ల మందికి, 4 కోట్ల భోజనాలు అందజేశాం.

**21 ఆలయాల్లో రోజూ అన్నప్రసాదం అందజేస్తున్నాం.**

వాళ్లు పరిశ్రమల్ని తరిమికొడితే మేం యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యంగా పనిచేస్తున్నాం. ఇప్పటికే రూ.9.5 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు చేసుకున్నాం. వివిధ దశల్లో ఉన్నాయి. అవి ఆచరణలోకి వస్తే 8.5 లక్షల ఉద్యోగాలు లభిస్తాయి.

**తోక జాడిస్తే ఎవర్నీ ఉపేక్షించను**

గత వైకాపా ప్రభుత్వం చేసిన విధ్వంసం, ఇబ్బందుల్ని అధిగమిస్తూ కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల్ని సమాంతరంగా అమలుచేస్తుంటే వైకాపా నాయకులు రాక్షసుల్లా అడ్డుపడుతున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు ధ్వజమెత్తారు. ఎన్ని ఇబ్బందులున్నా పొగాకును ప్రభుత్వం క్వింటాలుకు రూ.12 వేలతో కొంటుంటే, వైకాపా అధ్యక్షుడు జగన్ బాధ్యత లేకుండా 15 వేల మందిని వెంట పెట్టుకుని పొదిలిలో రౌడీయిజానికి పాల్పడ్డారని మండిపడ్డారు. "దేవతల రాజధాని అమరావతిని... వేశ్యల రాజధాని అంటూ సాక్షి ఛానల్ డిబేట్‌లో వ్యాఖ్యానించడమే కాకుండా, సిగ్గులేకుండా ఆ వ్యాఖ్యల్ని సమర్థించుకున్నారు. దానిపై అన్ని వర్గాల నుంచీ ఆందోళన వ్యక్తమవడంతో, ప్రజల దృష్టి మళ్లించేందుకు జగన్ పొదిలి వెళ్లి రాద్ధాంతం చేశారు" అని ధ్వజమెత్తారు. "విషప్రచారం, రౌడీయిజం, దౌర్జన్యం లాంటి ఆటలు నా దగ్గర సాగవు. ఇన్నాళ్లూ నా మంచితనాన్ని చూశారు. తోక జాడిస్తే ఎవర్నీ ఉపేక్షించను" అని హెచ్చరించారు.

**డీఎస్సీని అడ్డుకోవడానికి 24 కేసులు వేశారు**

మెగా డీఎస్సీని అడ్డుకునేందుకు వైకాపా 24 కేసులు వేసిందని, చివరి కేసును కూడా సుప్రీంకోర్టు గురువారం కొట్టేసిందని లోకేశ్ తెలిపారు. 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి అడ్డంకులన్నీ తొలగిపోయాయన్నారు. "రాష్ట్రానికి గత పదేళ్లలో రానన్ని పెట్టుబడులు ఈ ఒక్క సంవత్సరమే వచ్చాయి. రూ.9.5 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు జరిగాయి. స్వదేశీ సంస్థల పెట్టుబడుల్ని ఆకర్షించడంలో ఏపీ నం.1గా నిలిచింది. 16 శాతం ఏపీకే వచ్చాయి" అని తెలిపారు.

తల్లికి వందనం పథకం జీవోను మంత్రి లోకేశ్‌కి ఇప్పుడు అందజేస్తానని సీఎం చెప్పగా... జీవో మేమే మీకివ్వాలని లోకేశ్ నవ్వుతూ వ్యాఖ్యానించారు. దానికి చంద్రబాబు స్పందిస్తూ.. "డబ్బులిస్తోంది మేం. మీరు కాదు. అమలు మాత్రమే మీది. కాబట్టి జీవోని మేమే మీకివ్వాలి" అంటూ ఆయనకు జీవో ప్రతిని అందజేశారు. కేవలం డబ్బులిస్తే సరిపోదని... పిల్లల్లో పట్టుదల పెంచి, రాష్ట్రాన్ని నాలెడ్జ్ హబ్‌గా తీర్చిదిద్దాలని లోకేశ్‌తో పాటు, ఆ శాఖ ఉన్నతాధికారులకు ముఖ్యమంత్రి సూచించారు.



## వరదల నిర్వహణకు పటిష్ఠ వ్యవస్థ అవసరం

ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్

వరదల నిర్వహణకు జిల్లాల్లోనూ హైదరాబాద్ తరహా పటిష్ఠ ఏర్పాట్లు చేయాలని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. ప్రకృతి విపత్తుల కారణంగా నష్టం జరిగిన తరువాత స్పందించడంకన్నా.. ముందస్తు చర్యలు చేపట్టేలా అధికార యంత్రాంగం సన్నద్ధం కావాల్సిన అవసరం ఉందని సూచించారు. గురువారం రాష్ట్ర సచివాలయంలో గోదావరి, కృష్ణా నదీ పరీవాహక ప్రాంతాల్లో వరద నిర్వహణపై ఆయా జిల్లాల కలెక్టర్లు, ఇతర ప్రాధాన్య శాఖలతో మంత్రి ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ, ఈ ఏడాది వర్షాకాలం ముందుగా వచ్చిన నేపథ్యంలో కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని నిర్దేశించారు. అన్ని ప్రభుత్వ విభాగాలతో సమన్వయం చేసుకుంటూ... నష్ట ప్రభావాన్ని వీలైనంత తగ్గించేలా చర్యలు చేపట్టాలన్నారు. 'గోదావరి, కృష్ణా నదులకు జులై, ఆగస్టు, సెప్టెంబరు నెలల్లో హఠాత్తుగా ఊహించని స్థాయిలో వరదలు వస్తున్నాయి. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని పరీవాహక ప్రాంతాల్లో ఆవాసాలను శాశ్వతంగా తరలించే ఏర్పాట్లు చేయాలి. వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి. గతేడాది గోదావరి పరీవాహకంలో తక్కువ సమయంలో ఎక్కువ వర్షం కురవడంతో ఎక్కువ నష్టం జరిగింది. ఈసారి ముందస్తు ఏర్పాటు చేసుకోవాలి. ఈ నెలాఖరు నాటికి వరదలు, నివారణ చర్యలపై కలెక్టర్లు కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలి. రెవెన్యూ విపత్తుల నిర్వహణ శాఖ మూస పద్ధతులకు స్వస్తి పలికి మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి' అని మంత్రి మార్గదర్శనం చేశారు.

**సూచనలు ఇచ్చేందుకు కమిటీ..**

హైదరాబాద్‌లో వరదల సమయంలో చేపడుతున్న తక్షణ చర్యల తరహాలో.. జిల్లాల్లోనూ చేపట్టడానికి, విపత్తుల నిర్వహణ విభాగం బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు ఇచ్చేందుకు ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి ఈ సందర్భంగా ప్రకటించారు. హైడ్రా కమిషనర్, అగ్నిమాపక శాఖ డీజీ, విపత్తుల నిర్వహణ కమిషనర్, కమాండ్ కంట్రోల్ సెంటర్ డైరెక్టర్, నీటిపారుదల, ఆర్అండ్‌బీ శాఖ ఉన్నతాధికారులు కమిటీలో సభ్యులుగా ఉంటారని తెలిపారు. వారం రోజుల్లో కమిటీ నివేదిక ఇవ్వాలని సూచించారు.

## నియామక ప్రక్రియలపై నమ్మకం పెంపొందాలి

(మొదటి పేజీ తరువాయి)

వినియోగించుకోవాలని సూచించారు. గురువారమిక్కడ నల్సార్ యూనివర్సిటీలో టీజీపీఎస్సీ, యూనివర్సిటీ సంయుక్తంగా 'పీఎస్సీలకు ఎదురవుతున్న న్యాయవివాదాలు, పరిష్కారం' అనే అంశంపై నిర్వహించిన రెండు రోజుల జాతీయ సదస్సును యూపీఎస్సీ ఛైర్మన్ అజయ్‌కుమార్, టీజీపీఎస్సీ ఛైర్మన్ బుర్రావెంకటేశం, నల్సార్ వర్సిటీ వీసీ ప్రొఫెసర్ శ్రీకృష్ణదేవరావుతో కలిసి ఐటీ శాఖ మంత్రి డి.శ్రీధర్‌బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా అజయ్‌కుమార్ మాట్లాడుతూ, నియామక ప్రక్రియల్లో అయోమయం, అనుమానాలకు తావులేకుండా పీఎస్సీలు స్పష్టమైన సమాచారాన్ని ఉద్యోగార్థులకు అందించాలని సూచించారు. 'సరైన సమాచారం ఇవ్వకుంటే ప్రజల్లోకి అవాస్తవాలు వెళ్తాయి. దీంతో ఆందోళన, వ్యతిరేకత మొదలవుతుంది. స్పష్టమైన సమాచారాన్ని అందించడం ద్వారా ఈ సమస్య నుంచి గట్టెక్కవచ్చు. ఉద్యోగార్థులు ఎదుర్కొనే సమస్యలకు ఏఐ చాట్‌బాక్స్ ద్వారా సమాధానాలు ఇవ్వవచ్చు. కొన్ని వివాదాల్లో న్యాయస్థానాలు ఇచ్చే తీర్పులు, తీసుకునే నిర్ణయాలను విశ్లేషించుకుంటూ ఆ మేరకు సంస్కరణలు తీసుకురావాలి. ఒకేరకమైన కేసులు పదేపదే వస్తుంటే.. విధానపరమైన నిర్ణయాలతో పరిష్కారానికి చర్యలు చేపట్టాలి'అని అజయ్‌కుమార్ నిర్దేశించారు. సదస్సులో తెలంగాణ హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ పి.నవీన్‌రావు, ఏపీపీఎస్సీ ఛైర్‌పర్సన్ ఎ.ఆర్.అనురాధ, వివిధ రాష్ట్రాల పీఎస్సీల ఛైర్మన్లు, కార్యదర్శులు పాల్గొన్నారు.

## పోచంపల్లి వస్త్రాలు.. సాంస్కృతిక చిహ్నాలు

(మొదటి పేజీ తరువాయి)

కార్మికులు చేతితో చీరలు తయారు చేస్తారని, మంచి నాణ్యత కలిగి ఉంటాయని చెప్పుకొనేవారు. ఉత్తరాది రాష్ట్రాల్లో చేతితో ఇంత నైపుణ్యంతో తయారు చేసే కార్మికులు తక్కువే' అని గవర్నర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నేత కార్మికులకు కల్పిస్తున్న నేతన్న భరోసా, బీమా, త్రిఫ్ట్ పథకాలు ఎంతో ప్రయోజనకరంగా ఉన్నాయని, ఇతర రాష్ట్రాల్లో ఈ పథకాల అమలుకు కేంద్రం దృష్టికి తీసుకెళ్తామన్నారు. మిస్ వరల్డ్ పోటీదారులు పోచంపల్లి వస్త్రాలను ఫ్యాషన్ షోలో ప్రదర్శించడం వల్ల 30 శాతం అమ్మకాలు పెరిగాయంటూ కార్మికులు తనతో ప్రస్తావించారని, ఇదెంతో శుభపరిణామమని గవర్నర్ పేర్కొన్నారు. ముగ్గురు కార్మికులకు నేతన్న రుణాల కింద రూ.5 లక్షల విలువైన చెక్కులను ఆయన పంపిణీ చేశారు. నేతన్న పొదుపు పథకం కింద యాదాద్రి జిల్లాకు రూ.2.17 కోట్ల విలువైన చెక్కులు అందించారు. ఈ కార్యక్రమాల్లో చేనేత జౌళిశాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, ఆ శాఖ ఏడీ శ్రీనివాసరావు, కలెక్టర్ హనుమంతరావు, భువనగిరి డీసీపీ అంక్షాంశ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక ఆరోగ్య భద్రతలో సీఏల పాత్ర కీలకం

(మొదటి పేజీ తరువాయి)

అవతరించే లక్ష్యంతో ముందుకు సాగుతున్న తరుణంలో సీఏల పాత్ర మరింత ప్రాధాన్యం సంతరించుకుంది. వ్యాపార సంస్కరణలు, అంకుర సంస్థలకు చేయూత, ప్రజా ఆర్థికవ్యవస్థల బలోపేతం వంటి అంశాల్లో సీఏల పాత్ర కీలకం. ఏఐతో కూడిన ఎకౌంటింగ్, డిజిటల్ పన్నుల విధానం వంటి అంశాల్లో పరిణామాలు వేగంగా మారుతున్నాయి. తదనుగుణంగా పరిజ్ఞానాన్ని పెంచుకోవాలి. సామాజిక ఆడిట్లు చేయండి.. చిన్న వ్యాపారాల ఆర్థికాభివృద్ధికి తోడ్పాటు అందించండి.. ప్రభుత్వ ఆర్థిక ప్రణాళిక కార్యక్రమాల్లో పాల్గొని దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలి. మీ విజయం మీకే కాక.. దేశ పురోగతికీ దన్నుగా నిలుస్తుంది" అని ఉప ముఖ్యమంత్రి భట్టి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీఏఐ ప్రముఖులు, సీఏలు పాల్గొన్నారు.



## భూభారతి పై రైతులకు అవగాహన

**ప్రజా తీర్పు ప్రతినిధి,ఎల్లారెడ్డిపేట జూన్ 12**

మండల కేంద్రంలో ఎల్లారెడ్డిపేట సహకార సంఘ అధ్యక్షుడు గుండారపు కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో భూభారతి పై రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ధరణి పోర్టల్ కు బదులుగా ఏర్పాటుచేసిన భూభారతి గురించి వివరిస్తూ వ్యవసాయ ఇతర భూము లపై సమస్య, కొత్త పాస్ బుక్కులు రాకపోవడం, పాస్ బుక్కులో తప్పుగా పేరు నమోదు అవ్వడం, సర్వే నెంబర్లు, విస్తీర్ణం,భూ వివరణ, సంక్రమించిన విధానం, పట్టాదారు పేరు,తండ్రి పేరు ఇతర సమస్యలు ఉన్న భూభారతి దరఖాస్తు నందు నమోదు చేసి రెవెన్యూ శాఖకు అందిస్తే పైలెట్ ప్రాజెక్టు ద్వారా భూ సమస్యలు నివృతి చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘ డైరెక్టర్లు నేవూరి వెంకట్ నరసింహ రెడ్డి,గంద్ర ప్రభాకర్ రావు,కస్తూరి రామచంద్ర రెడ్డి,సతీష్,ఎల్లయ్య,సుధాకర్, రైతులు రాజయ్య, పరశురాములు, బంధారపు బాల్ రెడ్డి, దేవయ్య, ఎనగందుల నర్సింలు, లంబ సత్యం, సంఘ సెక్రటరీ కిషోర్ కుమార్, సంఘ సిబ్బంది పాల్గొన్నారు.



## అమ్మ మాట అంగన్వాడి బాట

**(పడకంటి శ్రీనివాస్, ప్రజాతీర్పు ప్రతినిధి, కరీంనగర్ జూన్ 12)**

ఐసిడిఎస్, కరీంనగర్ అర్బన్ ప్రాజెక్ట్ పరిధి లో అమ్మ మాట అంగన్వాడీ బాట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా కలెక్టరేట్ నుండి %uచీ+ూ% భవన్ వరకు విద్య వాహిని వాహనం ద్వారా ర్యాలీ నిర్వహించారు. అంగన్వాడీ సేవలకు సంబందించిన బ్రోచర్స్ పంపిణి చేసారు. అనంతరం%uచీ+ూ% భవన్ లో అంగన్వాడీ టీచర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి మాట్లాడుతూ ఈ నెల 10 నుండి 17 వరకు అమ్మ మాట అంగన్వాడీ బాట కార్యక్రమం ప్రతి అంగన్వాడీ పరిధి లో నిర్వహిస్తున్నామని అన్నారు. మూడు నుండి ఆరు సంవత్సరాల లోపు పిల్లలందరినీ అంగన్వాడీ లో నమోదు అయ్యేలా చూడటం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని అన్నారు. సీడీపీఓ సబిత మాట్లాడుతూ ప్రైవేట్ కాన్వెంట్లకు దీటుగా అంగన్వాడీలో ఆటపాటలతో కూడిన విద్య అందిస్తున్నామని, పోషకాహారం ఇవ్వడంతో పాటు ఆరోగ్యం పైన దృష్టి పెడతామని తెలిపారు. మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ప్రణాళిక ప్రకారం ఈ నెల 17 వరకు అన్ని అంగన్వాడి కేంద్రాల్లో అంగన్వాడీ బాట నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రతి అంగన్వాడీలో ప్రీ స్కూల్ పిల్లల నమోదు పెంచుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో %uచీ+ూ% యూనియన్ ప్రెసిడెంట్ దారం శ్రీనివాస్ రెడ్డి. సెక్రటరీ లక్ష్మణరావు, సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రోసీడింగ్ పత్రాలు అందించిన మండల కాంగ్రెస్ నాయకులు

**ఖానాపూరం జూన్ 12 (ప్రజా తీర్పు )**

మండలం లోని ధర్మరావుపేట, వేప చెట్టు తండా గ్రామలలో ప్రజా పాలనలో భాగంగా నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి ఆదేశాల మేరకు ఖానాపూర్ మండల అధ్యక్షులు శాఖమూరి హరిబాబు నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎడ్ల జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఖానాపూర్ మండల్ ఓబీసీల అధ్యక్షులు వల్లె శ్రీనివాస్,మాజీ ఎంపీటీసీ బల్గూరి విజాకర రావు,వేప చెట్టు తండా గ్రామ పార్టీ అధ్యక్షులు రాజు నాయక్, పంచాయతీ కార్యదర్శి భుఖ్య సుధాకర్, అధ్యక్షులు ఇస్లావత్ లక్ష్మణ్, గ్రామ పార్టీ అధ్యక్షులు, కొనుకటి రాజు కార్యదర్శి లింగాల మల్లికార్జున్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు జలేంద్ర చారి సుధన్, సునీత, బాలు, వెంకన్న, హేమ నాయక్ మూడు కిషన్ గుడ్ లోతు హేమ ఇస్లావత్ వాగ్య, బోడ మురళి, బోడ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మరమగ్గాల కార్మికులకు తెలంగాణ నేతన్న పొదుపు (త్రిఫ్ట్ ఫండ్) పథకము

**ప్రజా తీర్పు ప్రతినిధి సిరిసిల్ల స్టాపర్ జూన్ 12**

తెలంగాణ ప్రభుత్వం మరమగ్గాల కార్మికులకు తెలంగాణ నేతన్న పొదుపు (త్రిఫ్ట్ ఫండ్) పథకమును ప్రారంభించడం జరిగినది.ఇట్టి పథకములో చేరడానికి మరమగ్గాల కార్మికులు అనుబంద కార్మికులు అనగా డైయింగ్, డిజైనింగ్, వార్పింగ్, వైన్డింగ్, సైజింగ్, వైపని, బ్లీచింగ్, రోలింగ్ (గమ్మింగ్) కార్మికులు అర్హులు. ఇట్టి పథకము యొక్క కాల పరిమితి 2 సంవత్సరాలు. ఇట్టి పథకము వలన జిల్లాలోని మరమగ్గాల కార్మికులు, అనుబంధ కార్మికులకు నెలకు గరిష్ఠ రూ.1200/-వరకు లబ్ధిచేకూరును. ఇట్టి పథకములో చేరడానికి జియో ట్యాగింగ్ చేయబడిన మరమగ్గాల పై పని చేయుచున్న మరమగ్గాల కార్మికులు మరియు అనుబంధ కార్మికులు మాత్రమే అర్హులు. కార్మికుడు ప్రతి నెల తను పొందే కూల్లలో 8% బ్యాంక్ ఖాతాలో జమ చేసినట్లయితే, ప్రభుత్వ వాటాగా 8% జమచేయబడును. గరిష్ఠముగా మరమగ్గాల నేత కార్మికుడు రూ.1200/- వరకు మరియు అనుబంధ కార్మికుడు రూ. 800/- వరకు పొదుపు చేసుకోవచ్చును. ప్రభుత్వము అంతే మొత్తాన్ని బ్యాంక్ ఖాతాలో జమ చేస్తుంది. (24) నెలల తర్వాత లబ్ధిదారులకు కార్మికుని వాటా, ప్రభుత్వ వాటా వడ్డీతో కలిపి బ్యాంక్ ఖాతా నుండి డ్రా చేసుకొని వినియోగించుకోవడానికై అనుమ తించబడును. ఇట్టి పథకమునకు సంబంధించి దరఖాస్తులను తేదీ 09 జూన్ 2025 నుండి కలెక్టరేట్ లోని సహాయ సంచాలకులు చేనేత మరియు జౌళి శాఖ. రాజన్న సిరిసిల్ల కార్యాలయం నందు సమర్పించగలరు. ఇట్టి పథకంలో అర్హులైన మరమగ్గాల, అనుబంధ కార్మికులు చేరడానికి చివరి 19.06.2025.ఇతర సమాచారం కొరకు సహాయ సంచాలకులు చేనేత జోలి శాఖ సంచాలకులు రాఘవరావు ఒక పట్టణంలో తెలిపారు.

# క్యాన్సర్ ముందస్తు నిర్ధారణకు స్వీయ పరీక్ష తప్పనిసరి

- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి
- పోలీస్, మున్సిపల్ సిబ్బందికి ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరం

**(పడకంటి శ్రీనివాస్, ప్రజాతీర్పు ప్రతినిధి, కరీంనగర్ జూన్ 11)**




మహిళలు స్వీయ పరీక్ష ద్వారా రొమ్ము క్యాన్సర్ ను ముందస్తుగా గుర్తించవచ్చని, తద్వారా ప్రాణాపాయ ముప్పు తగ్గించవచ్చని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. సనా చారిటబుల్ ట్రస్ట్, ఎం.ఎన్.జే క్యాన్సర్ హాస్పిటల్, హైదరాబాద్ ఆధ్వర్యంలో కరీంనగర్ పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో గురువారం పోలీస్, మున్సిపల్ మహిళా సిబ్బందికి ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ మహిళ ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం, తద్వారా సమాజం ఆరోగ్యంగా ఉంటుందని అన్నారు. మహిళ తన ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇస్తూ తరచూ ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. క్యాన్సర్ ను ముందస్తుగా గుర్తిస్తే ప్రాణాపాయం ముప్పు తగ్గించవచ్చని, అందువల్ల మహిళలు స్వీయ పరీక్ష చేసుకోవాలని తెలిపారు. అనుమానం ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలని తెలిపారు. శుక్రవారం సభ ద్వారా ఈ విషయం పట్ల అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఆరోగ్య మహిళ కార్యక్రమం ద్వారా కూడా ఉచిత వైద్య పరీక్షలు, క్యాన్సర్ స్క్రీనింగ్ చేస్తున్నామని, మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తోటి మహిళలకు కూడా క్యాన్సర్ స్వీయ పరీక్ష పట్ల అవగాహన కల్పించాలని సూచించారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ సనా ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచితంగా మహిళలకు క్యాన్సర్ నిర్ధారణ శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ శిబిరాల్లో క్యాన్సర్ లక్షణాలు గుర్తిస్తే వ్యాధి నిర్ధారించేందుకు మొబైల్ బస్ కూడా ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. ఆధునిక సాంకేతికతతో ఏర్పాటు చేసిన ఈ మొబైల్ బస్సులోని పరికరాల ద్వారా క్యాన్సర్ వ్యాధిని సత్వరమే గుర్తించవచ్చని తెలిపారు. పోలీస్ సిబ్బంది ఉద్యోగ విధుల్లో నిమగ్నమై ఉంటారని, వారి ఆరోగ్యాన్ని కాపాడాలన్న ఉద్దేశంతో ఈ క్యాంపు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మున్సిపల్ కమిషనర్ చాహత్ వాజ్పేయి మాట్లాడుతూ 800 మంది మున్సిపల్ కార్మికులతో పాటు సుమారు 1500 మంది మహిళా సిబ్బందికి వివిధ రకాల క్యాంపుల ద్వారా ఆరోగ్య పరీక్షలు చేయిస్తున్నామని తెలిపారు. ఎక్కడ క్యాంపు ఏర్పాటు చేసినా మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సనా ఛారిటబుల్ ట్రస్ట్ స్థాపకులు సురభి సత్తయ్య, కోఆర్డినేటర్ సురభి నరసమ్మ, ఎం.ఎన్.జె వైద్యులు డాక్టర్ ప్రణయ్, డాక్టర్ సుస్మితరెడ్డి పాల్గొన్నారు.

## బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన పై అవగాహన ర్యాలీ




**(పడకంటి శ్రీనివాస్, ప్రజాతీర్పు ప్రతినిధి, కరీంనగర్ జూన్ 12)**

జూన్-2025 ప్రపంచ బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ అద్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించామని జిల్లా సంక్షేమ అధికారి శ్రీమతి యం. సరస్వతి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బడికి పంపాల్సిన పిల్లలను పనిలో పెట్టు కుంటే కఠిన చర్యలుంటాయని, హోటల్లలో, మెకానిక్ షెడ్ లలో, ఇటుక బట్టీలలో, బార్ లలో, రెస్టారెంట్ లలో, స్టోన్ క్రషర్లలో, గ్రానైట్ క్వారీ తదితర వంటి సంస్థల్లో 18 సంవత్సరాల లోపు బాల బాలికలను పని లో పెట్టుకోకూడదని, 15 నుండి 18 సంవత్సరాల వయస్సు పిల్లలు కొన్ని ప్రమాదకరమైన ప్రదేశాల్లో పని చేయకూడదని, కౌమార దశ కార్మిక నిషేద నియంత్రణ చట్టం-2016 ఉల్లంగిస్తే 25 వేల రూపాయల చొప్పున సంస్థల యజమానులకు జరిమానా, జైలు శిక్షవిదించేలా చట్టం పొందు పరచారని తెలియపరచారు. జిల్లాలో ఎక్కడైన బాలకార్మికులను గుర్తిస్తే వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ టోల్ ఫీ నెంబర్ 1098 లేదా 9490881098 కు సమాచారం అందించాలని తెలియజేయడమైనది. బాల కార్మిక రహిత దినోత్సవ వారోత్సవాల్లో బాగంగా జిల్లా లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తూ జిల్లాను బాల కార్మికుల రహిత జిల్లాగా మలచే దిశగా కీలక చర్యలకై జిల్లా కలెక్టర్ గారిచే పోస్టర్ ఆవిష్కరణ మరియు వారి సూచనలతో పట్టణ %×జఱూ% పాజెక్టు పరిదిలో పలు విభాగల సంయుక్త సమన్వయంతో "బాల కార్మిక రహిత దినోత్సవం" కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఇందులో బాగంగా "%చీూ జ౧×ూణ ూాూదీూఖ=ూా=జూూ -% బాల కార్మికులకు స్థానం లేదు" అనే పోస్టర్-స్టిక్కర్ జిల్లా వ్యాప్తంగా అన్ని దుకాణాలు, కార్యాలయాలు, పరిశ్రమలు తదితర సంస్థల్లో ఈ స్టిక్కర్లను అంటించి ప్రజలకు అవగాహన కల్పించడమైనది. ముఖ్యంగా కార్మికుల అడ్డాల వద్ద పలు అవగాహన కార్యక్రమాలు చేపడుతూ కరీంనగర్ జిల్లాను బాల కార్మిక రహిత జిల్లాగా మార్చే లక్ష్యంతో సంకల్పించడమైనది. ఇట్టి కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అదికారి శ్రీమతి యం.సరస్వతి, శ్రీమతి సబిత సి.డి.పి.ఓ-ఐ.సి.డి.యస్ పాజెక్టు(అర్బన్), శ్రీమతి ధనలక్ష్మి %జఔజ%-చైర్ పర్సన్, మెంబర్ కలింగ శేఖర్, డి.సి.పి.ఓ-పర్వీన్, చైల్డ్ హెల్ప్ లైన్ కో-ఆర్డినేటర్ సంపత్, ఐసిపియస్, చైల్డ్ లైన్ సిబ్బంది, అంగన్ వాడీ టీచర్లు తదితరులు పాల్గొనడం జరిగింది.



## ఇసుక ట్రాక్టర్ ను అదుపులోకి తీసుకున్న రెవెన్యూ ఇన్స్పెక్టర్

**ప్రజా తీర్పు ప్రతినిధి సిరిసిల్ల స్టాపర్,ఎల్లారెడ్డిపేట జూన్ 12**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఓ ఇసుక ట్రాక్టర్ ని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్కు తరలించిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. రెవెన్యూ అధికారులు ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక తరలించేందుకు పర్మిషన్ ఇచ్చారు. ఈ పర్మిషన్ గడువు మధ్యాహ్నం రెండు గంటల వరకేనని ట్రాక్టర్ యజమానులకు తెలిపారు. పదిర గ్రామానికి చెందిన గుల్ల పెల్లి కార్తీక్ రెడ్డి అనే వ్యక్తి తన ట్రాక్టర్లు సమయం దాటిన తర్వాత ఇసుక తరలిస్తూ రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రవణ్ కు పట్టుబడ్డాడు. అట్టి వాహనాన్ని పోలీస్ స్టేషన్ తరలించి సేఫ్ కస్టడీ తీసుకున్నట్లు తెలిపారు. సమయం దాటి ఎవరు ఇసుక రవాణా చేసిన అక్రమంగా ఇసుక తరలించిన కఠిన చర్యలు తప్పవని రెవెన్యూ ఇన్స్పెక్టర్ అన్నారు.

## రాజన్న ఆలయ హుండీ ఆదాయం 86 లక్షల

బంగారం: 83 గ్రాములు,వెండి:05 కిలోల 500 గ్రాములు



**ప్రజా తీర్పు ప్రతినిధి సిరిసిల్ల స్టాపర్ వేములవాడ జూన్ 12**

హుండీ లెక్కింపు లో ఆలయ కార్యనిర్వహణాధికారి వినోద్, ఏసీ కార్యాలయ పరిశీలకులు సత్యనారాయణ, ఏఈఓలు, పర్యవేక్షకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.ఎస్పీఎఫ్ మరియు హోమ్ గార్డు సిబ్బంది భద్రతా ఏర్పాట్లు చూసారు.హుండీ కౌంటింగ్ నందు శ్రీ రాజరాజేశ్వర సేవా సమితి వారు పాల్గొన్నారు..

## ఆరేపల్లిలో సిసి రోడ్ల భూమి పూజ చేసిన కాంగ్రెస్

**ప్రజా తీర్పు ప్రతినిధి సిరిసిల్ల స్టాపర్, ఇల్లంతకుంట జూన్ 12**



రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం ఆరేపల్లి గ్రామంలో గురువారం సిసి రోడ్లకు కాంగ్రెస్ పార్టీ నాయకులు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి కొబ్బరికాయ కొట్టి నూతన సిసి రోడ్లను ప్రారంభించారు. వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు 5లక్షల సిసి రోడ్ పనులను ప్రారంభించడం జరిగింది అన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ప్రతి గ్రామ గ్రామానికి సిసి రోడ్లు మంజూరు చేసి నూతన ఓట్ల నిర్మాణం చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం అధ్యక్షులు గడ్డం కొండల్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు గుడికందుల సురేందర్ రెడ్డి, చింతలపల్లి లచ్చిరెడ్డి, కుస పవన్ రెడ్డి, వెంకట్ రెడ్డి ,వెంకటేష్ రెడ్డి రవి రెడ్డి,తిరుపతి రెడ్డి ,మోహన్ రెడ్డి సభ్యులు పాల్గొన్నారు..

# భాజపా ఆధ్వర్యంలో కార్యశాల నిర్వహణ

- మోడీ అభివృద్ధి సంకల్పం ప్రతి బూత్ కు తీసుకెళ్లాలి
- దుబాల శ్రీనివాస్

**ప్రజా తీర్పు ప్రతినిధి, రామడుగు జూన్ 12**



భారతీయ జనతా పార్టీ రామడుగు మండల అధ్యక్షులు మోడీ రవీందర్ ఆధ్వర్యంలో గురువారం మండల కార్యశాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కరీంనగర్ అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న మోదీ ప్రభుత్వం విజయవంతంగా 11 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా సంకల్పంతో సాకారం అనే నినాదంతో ఈ కార్యశాల నిర్వహించినట్టు తెలిపారు. మోదీ ప్రభుత్వ ప్రజాసేవా విధానాలను, అభివృద్ధి కార్యక్రమాలను గ్రామ స్థాయిలో ప్రతి బూత్‌కు చేరవేయడం ఒక్కో కార్యకర్త ధ్యేయంగా పెట్టుకోవాలని సూచించారు. పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకత్వం సూచించిన రీతిలో ప్రతి కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసి, నరేంద్ర మోదీ నాయకత్వాన్ని మళ్లీ బలపరచాలని పిలుపునిచ్చారు. పార్టీ కార్యకర్తలకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ప్రధాన పథకాలైన ఉజ్వల యోజన, ఆవాస్ యోజన, ఆయుష్మాన్ భారత్ వంటి ప్రజాహిత పథకాలపై అవగాహన కల్పించారు. అలాగే బూత్ స్థాయిలో జనంతో మమేకం కావడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఉప్పు రాంకిషన్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పు శ్రీనివాస్ పటేల్, మాజీ మండల శాఖ అధ్యక్షులు ఒంటెల కరుణాకర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పోచంపెల్లి నరేష్, పురేళ్ల శ్రీకాంత్ గౌడ్, సీనియర్ నాయకులు జిట్టవేని అంజిబాబు, కట్ట రవీందర్, యువ మోర్చా మండల అధ్యక్షులు దురుశెట్టి రమేష్, బొమ్మకంటి భాస్కర్ చారి, వంచ మనోజ్, బూత్ కమిటీ అధ్యక్షులు కడారి శ్రీనివాస్, మునిగంటి శ్రీనివాస్ చారి, రాగం కనకయ్య, దైవల తిరుపతి గౌడ్, మండల శేఖర్, ఉత్తెం కనుకరాజు, కార్యకర్తలు తదితరులు హాజరయ్యారు.

# విద్యతో ఆర్థిక అసమానతలు దూరం

- విద్యార్థుల్లో ప్రశ్నించే తత్వం పెరగాలి
- ప్రభుత్వ వసతులు సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలి
- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- ప్రొఫెసర్ జయ శంకర్ బడిబాటలో భాగంగా సిరిసిల్లలో విద్యార్థులకు యునిఫామ్స్, పాఠ్య పుస్తకాలు పంపిణీ



ప్రజా తీర్పు ప్రతినిధి సిరిసిల్ల స్టాపర్ జూన్ – 12

విద్యతోనే సమాజంలో ఆర్థిక అసమానతలు దూరమవుతాయని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా సిరిసిల్ల పట్టణం గీతానగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పాఠశాల యునిఫామ్స్, పాఠ్య పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించగా, కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 720 మంది విద్యార్థులకు సామగ్రి పంపిణీ చేసి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పుస్తకాలు,యునిఫామ్స్ ఇతర సౌకర్యాలు సద్వినియోగం చేసుకుని ముందుకెళ్లాలని సూచించారు. ప్రతి విద్యార్థి డాక్టర్, ఇంజనీర్, లాయర్ ఇతర ఉన్నత ఉద్యోగాలు, తాము ఎంచుకున్న రంగమే లక్ష్యంగా చదవాలని వాటిని సాధించాలని ఆకాంక్షించారు. దీంతో తమ కుటుంబ ఆర్థిక పరిస్థితిని మార్చుకునే అవకాశం వస్తుందని వివరించారు. ప్రతి విద్యార్థి పుస్తకాలలోని ప్రతి అంశంపై లోతుగా అధ్యయనం చేయాలని సూచించారు. ప్రతిరోజు జరిగే పాటలకు సంబంధించి అంశాలను స్కూలుకు రాకముందే చదివి వెళ్లాలని, దీంతో ప్రతి అంశంపై సమగ్ర అవగాహన వస్తుందని తెలిపారు. పాఠ్యాంశాలలో అనుమానాలను ఉపాధ్యాయులతో చర్చించి నివృత్తి చేసుకోవాలని పిలుపునిచ్చారు. పాఠశాలలో అవసరమైన సౌకర్యాలు కల్పిస్తామని భరోసా ఇచ్చారు. ఈ పాఠశాలలోని విద్యార్థులకు అన్ అకాడమీ ద్వారా ఐఐటి, నీట్ తదితర పోటీ పరీక్షలపై శిక్షణ అందించే ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా పేరెంట్ టీచర్ మీటింగ్లో సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లాలని, అలాగే ఎంఈఓ, డీఈఓ ఇతర అధికారులు దృష్టికి తీసుకురావాలని సూచించారు. పాఠశాలలో భోజనం తయారు చేసే విభాగంలో కట్టెల పొయ్యిని వెంటనే తొలగించాలని సిలిండర్లపై సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూప, జిల్లా విద్యాధికారి వినోద్, ప్రధానోపాధ్యాయురాలు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 14న జాతీయ లోక్ అదాలత్

జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి పీ నీరజ



ప్రజా తీర్పు ప్రతినిధి సిరిసిల్ల, స్టాపర్ జూన్ – 12

ఈ నెల 14వ తేదీన శనివారం రోజున జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన న్యాయమూర్తి పీ నీరజ ఒక ప్రకటనలో తెలిపారు. కావున ప్రజలు, కక్షిదార్లు జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకొని, ప్రజలకు సంబంధించిన సివిల్, క్రిమినల్ కేసులను పరిష్కరించు కోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సూచించారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పూజారుల సమస్యలు పరిష్కారం

రాష్ట్ర అర్చక సంఘం ఉపాధ్యక్షులు జానకిపురం రవి శర్మ

భీమదేవరపల్లి, జూన్ 12 ( ప్రజా తీర్పు విలేఖరి )



తెలంగాణ రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాల్లోని దేవాలయాల్లో పనిచేస్తున్న అర్చకులకు రాష్ట్ర ప్రభుత్వం ధూప, దీప నైవేద్య కార్యక్రమం కింద నిధులు విడుదల చేయడం పట్ల ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జానకిపురం రవి శర్మ హర్షం వ్యక్తం చేశారు. గురువారం నాడు హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం మల్లారంలో రవిశర్మ విలేకరులతో మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని దేవాలయాల్లో సేవలు చేస్తున్న పూజలకు ప్రభుత్వం న్యాయం చేసిందని రవి శర్మ అన్నారు తమకు ప్రభుత్వ చోద్పాటు ఉంటే భక్తులకు నిరంతరం సేవ చేస్తామని ఆయన సందర్భంగా అన్నారు

## యోగ పోస్టర్లు ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

- జూన్ 21 నుంచి యోగ శిక్షణలో ప్రారంభం
- యోగ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి: కలెక్టర్



ప్రజా తీర్పు ప్రతినిధి సిరిసిల్ల స్టాపర్ జూన్ 12

అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం రోజు రాజన్న సిరిసిల్ల కలెక్టర్ కార్యాలయంలో అంతర్జాతీయ యోగా శిక్షణ పోస్టర్ లను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆవిష్కరించారు.ఈ పోస్టర్ ఆవిష్కరణలో జిల్లా ఆయుష్ నోడల్ అధికారి డాక్టర్ శశి ప్రభ,సహాయ నోడల్ అధికారులు డాక్టర్ సౌమిని,మేడం డాక్టర్ శ్వేత, జిల్లా డిపిఎం తిరుపతి,యోగ శిక్షకులు బొల్లాజీ శ్రీనివాస్ లు కలిసి అంతర్జాతీయ యోగా దినోత్సవం జూన్ 21 రోజున నిర్వహించే కార్యక్రమానికి రావాలని ఆహ్వానిస్తూ యోగా పోస్టర్స్ లను కలిపి ప్రారంభించి మాట్లాడారు.యోగా మీ మనస్సు మరియు శరీరాన్ని పునరుజ్జీవింపజేసే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది.రోజూ యోగా చేసే వ్యక్తులు యోగా సెషన్ తర్వాత శక్తిని పొందుతారు. యోగా మీ మనస్సును పూర్తిగా విశ్రాంతి తీసుకోవడానికి సహాయపడుతుంది. ఇది అనవసరమైన టెన్షన్లపై పని చేయడంలో మీకు సహాయపడుతుంది,తద్వారా మంచి నిద్రను సులభతరం చేస్తుందన్నారు. జూన్ 19న కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టరేట్ అఫీషియల్స్ తో యోగా కార్యక్రమం నిర్వహించుటకు అనుమతి ఇచ్చారు అని యోగా మాస్టర్లు తెలిపారు.

## పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి

- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి
- విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫాం పంపిణీ



(పడకంటి శ్రీనివాస్, ప్రజాతీర్పు ప్రతినిధి, కరీంనగర్ జూన్ 12)

అన్ని సౌకర్యాలతో ఇంటికి సమీపంలో ఉండే ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కోరారు. కరీంనగర్ రూరల్ మండలం మొగ్దంపూర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల పున:ప్రారంభం సందర్భంగా జిల్లా కలెక్టర్ హాజరై విద్యార్థులకు యూనిఫాం, పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వినూత్న రీతిలో ప్రైవేటు, ప్రభుత్వ భాగస్వామ్యంతో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కోసం ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. డెడ్ ఎడ్, ఒలంపియాడ్, కంప్యూటర్ వంటి విభిన్న రంగాల్లో, క్రీడా పోటీల్లో శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలకు అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని అన్నారు. పుస్తకాలు, యూనిఫామ్ ఉచితంగా ఇస్తూ పైసా ఖర్చు లేకుండా చదువుకునే వెసులుబాటు ఉన్న ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా ఇంటింటిని సందర్శిస్తూ పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపేలా తల్లిదండ్రులను ప్రోత్సహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం పాఠశాలలోని కంప్యూటర్ గదిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి. పద్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యం

- రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

ప్రజా తీర్పు ప్రతినిధి సిరిసిల్ల స్టాపర్ చందుర్తి జూన్ 12

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు.గురువారం రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల దుస్తులు, పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు.గత పదేళ్లుగా నిర్లక్ష్యంగా మారిన విద్యలో మార్పు తీసుకువచ్చి, పెద విద్యార్థులకు మంచి విద్యను అందించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు.. విద్యార్థులు సమయాన్ని వృధా చేయకుండా కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థానానికి ఎదగి తల్లిదండ్రుల ఆశాయలను నెరవేర్చాలన్నారు.. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులను స్వంత బిడ్డల వలె చూసుకుంటుంది..రాష్ట్రంలో విద్య సంవత్సరం మొదలు కాక ముందే రాష్ట్రంలోని ఆయా పాఠశాలల్లో విద్యార్థులకు దుస్తులు, పాఠ్యపుస్తకాలు అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు. మండల ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు కపిల



నరేష్ తన కుమార్తెను ప్రభుత్వ పాఠశాలలో మూడవ తరగతిలో చేర్పించి విప్ చేతుల మీదగా అడ్మిషన్ పొందారు. ప్రభుత్వ ఉపాధ్యాయుడు తన కుమార్తెను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడం పట్ల విప్ నరేష్ ను అభినందించారు. ఉపాధ్యాయులందరూ ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయడానికి కృషి చేయాలని తెలిపారు..



## ఆది శ్రీనివాస్ అన్నకు మంత్రి పదవి ఇవ్వాలి: మున్నూరు కాపు డిమాండ్

ప్రజా తీర్పు ప్రతినిధి సిరిసిల్ల స్టాపర్ రుద్రంగి జూన్ 12

రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలో ఇందిరా చౌక్ వద్ద మున్నూరు కాపుల ఆధ్వర్యంలో వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్న కి మంత్రి పదవి ఇవ్వాలని మున్నూరు కాపు సభ్యులు నిరసన తెలిపారు.నిరంతరం ప్రజల క్షేమం కోసం పోరాడే ఆది శీనన్నకి మంత్రి పదవి ఇస్తే పేద ప్రజలకి మరింత సహాయం అందిస్తాడని అన్నారు. మున్నూరు కాపు సభ్యులు నిరసన తెలుపుతూ మంత్రివర్గంలో మా మున్నూరు కాపు నాయకుడు ఆది శ్రీనివాస్ అన్న కి చోటు కల్పించాలని డిమాండ్ చేశారు. నిరసనలో మున్నూరు కాపు సభ్యులు ఎర్రం గంగా నరసయ్య, ఇప్ప మహేష్ ,నంద్యాడపు శ్రీను, పూదరి మహిపాల్, దరిపెల్లి మహేష్,ఎర్రం అరవింద్,ఇప్ప నరేష్, మున్నూరు కాపు సభ్యులు పాల్గొన్నారు.



## ముగిసిన వాలీబాల్ శిక్షణ శిబిరం

ప్రజతీర్పు ప్రతినిధి, రామడుగు జూన్12

రామడుగు మండలం వెదిర గ్రామంలో వేసవి సందర్భంగా విద్యార్థులకు, క్రీడాకారులకు మే ఒకటి నుండి జూన్ 10 వరకు నిర్వహించిన వేసవి వాలీబాల్ ఉచిత శిక్షణ శిబిరం గురువారం ముగిసినట్టు కోచ్ బిరెడ్డి కరుణాకర్ రెడ్డి తెలిపారు. సందర్భంగా 15 మంది క్రీడాకారులకు వాలీబాల్ క్రీడలో మెలకువలు నేర్పి శిక్షణ కార్యక్రమాన్ని ముగించినట్లు వారు తెలిపారు.

## మూడు ఎల్ ఓ సి మంజూరు చేసిన ప్రభుత్వ విప్

- ఒకే రోజు 7 లక్షల 50 వేల విలువగల 3 ఎల్వోసిలు మంజూరు చేపించిన ప్రభుత్వ విప్

ప్రజా తీర్పు ప్రతినిధి సిరిసిల్ల స్టాపర్ వేములవాడ జూన్ 12



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గ పరిధిలోని పలువురు కి అనారోగ్య సమస్యల వలన అత్యవసర చికిత్స అవసరం ఉన్నదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి తెలియజేయగానే తక్షణమే స్పందించి నిమ్స్ ఆసుపత్రిలోని వైద్య సిబ్బందితో చర్చలు జరిపి ప్రత్యేకమైన చికిత్స అందించవలసిందిగా ఆదేశిస్తూ మరియు ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయంగా వెంటనే వైద్య ఖర్చులకు డబ్బులను మంజూరు చేపించారు.

### ఎల్ఓసి లబ్ధిదారులు వీరే....

కొనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామానికి చెందిన రేపాక చిన్న మల్లయ్య కు 2 లక్షల 50 వెలు, విర్నపల్లి మండలం మద్దిమల్లకు చెందిన జ్యోతి కి 2 లక్షల 50 వెలు ,జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం అంబారిపేట గ్రామానికి చెందిన దూడవెల్లి మధుమితకు అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం రూ.2 లక్షల 50 వెల రూపాయలు మంజూరి చేయించారు. కాగ అత్యవసర చికిత్స నిమిత్తం డబ్బులు మంజూరు చేపించినందుకు బాధిత కుటుంబ సభ్యులు ప్రభుత్వ విప్ కు ధన్యవాదాలు తెలుపుతున్నారు.



## నిర్మల్ పట్టణంలో అదనపు కలెక్టర్ విస్తృత పర్యటన

నిర్మల్ జిల్లా ప్రతినిధి,జూన్12(ప్రజాతీర్పు):

వర్షాకాలం ముందు నాళాల శుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన నిర్మల్ పట్టణంలోని జౌలీ నాళ, చైన్ గేట్ నాళ, దివ్యనగర్ పార్క్, రాంజీ గోండు విగ్రహ పరిసర ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, వరద నీటిప్రవాహానికిఅంతరాయం కలగకుండా నాళాల్లో పేరుకుపోయిన చెత్త, మట్టిని తొలగించాలని సూచించారు. ప్రజలు నాళాల్లో చెత్త వేయకుండా ఉండేందుకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, ప్రతి వర్షాకాలానికి ముందు నాళాల శుభ్రతను క్రమం తప్పకుండా నిర్వహిస్తే, వరదల సమస్య తలెత్తదని చెప్పారు. పట్టణంలోని పార్కులను శుభ్రంగా, ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని, పార్కులకు వచ్చే ప్రజలకు అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, అధికారులు హరి భువన్, దేవదాస్, తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు అన్ని విధాలుగా సహాయం.. రామ్మోహన్ నాయుడు

విమాన ప్రమాద బాధితులకు అన్నిరకాలుగా సహాయ, సహకారాలు అందించేందుకు డీజీసీఏ, ఏఏఐ, ఎయిరిండియా, ఎన్డీఆర్ఎఫ్, స్థానిక అధికార బృందాలు నిరంతరాయంగా పనిచేస్తున్నాయని కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. ప్రమాద స్థలాన్ని తాను పరిశీలించానని, అది చాలా బాధ కలిగించిందన్నారు.



## అల్ఫోర్స్ లో ఘనంగా ముగిసిన ఎన్సిసి వార్షిక శిక్షణ శిబిరం

**ప్రజాతీర్పు ప్రతినిధి, రామడుగు జూన్ 12**

రామడుగు మండలం వెదిర గ్రామంలోని అల్ఫోర్స్ హై స్కూల్లో గత పదిరోజుల నుండి నిర్వహించిన ఎన్సిసి క్రెడిట్ వార్షిక శిక్షణ శిబిరం గురువారం విజయవంతంగా ముగిసింది. గత పది రోజులుగా జరిగిన ఈ శిబిరంలో గ్రూప్ హెడ్ క్వార్టర్స్ కమాండర్ సునీల్ అబ్రహం, కల్నల్ ఏ.కే. జయంత్, అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల్లో దేశ భద్రతపై అవగాహన పెంపొందించాల్సిన అవసరాన్ని వివరించారు. శిక్షణ ద్వారా కేడేట్లలో దేశభక్తి, కర్తవ్యనిర్వహణ గుణాలు పెంపొందుతాయని తెలిపారు. అల్ఫోర్స్ యాజమాన్యం శిబిరానికి ఉత్తమ వసతులు కల్పించినందుకు వారు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. అనంతరం డా. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ దేశ సమగ్రతను కాపాడడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించిన ఎన్సిసి అధికారులకు, తల్లిదండ్రులకు, విద్యార్థులకు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ ఆఫీసర్ యు. కృష్ణ, సుబేదార్ మేజర్ సాగర్ సింగ్, పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు, కేడేట్లు పాల్గొన్నారు.




## ఘనంగా పాఠశాలల పునఃప్రారంభ దినోత్సవ వేడుకలు

**నిర్మల్ జిల్లా ప్రతినిధి,జూన్12(ప్రజాతీర్పు):**

ప్రయివేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలలో నాణ్యమైనవిద్యనందించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ ఉపాధ్యాయులను ఆదేశించారు.మామడ మండలం కొరిటికల్ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లో గురువారం పాఠశాలపునఃప్రారంభోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు స్కూల్ యూనిఫార్మ్‌లు, పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రయివేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలలో నాణ్యమైన విద్యతో పాటు, మెరుగైన వసతులు కల్పించాలని సూచించారు. విద్యార్థులు అభ్యాసంలో ఉత్తమంగా రాణించాలని, ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని కోరారు. పత్రీ తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలనే చేర్పించాలని కోరారు. విద్యా ప్రమాణాల పెంపు కోసం జిల్లా యంత్రాంగం కట్టుబడి పనిచేస్తోందని వివరించారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో అధికారులు, ఉపాధ్యాయులతో కలిసి అదనపు కలెక్టర్ మొక్కలు నాటి నీరు పోశారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ విద్యాధికారి సత్యనారాయణ రెడ్డి, జిల్లా విద్యాధికారి పి. రామరావు, ఉపాధ్యాయులు, అభివృద్ధి సమితి సభ్యులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరైనారు.



## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలి

**కొప్పరపు రాజిరెడ్డి ప్రజాతీర్పు ప్రతినిధి బెజ్జంకి**

బెజ్జంకి, వెలుగు : ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులను చేర్పించాలని ప్రాథమిక వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ తెలిపారు . గురువారం మండల కేంద్రంలోని తెలంగాణమోడల్ స్కూల్లో విద్యార్థులకు తల్లిదండ్రుల తో సమావేశం ఏర్పాటు చేశారు. సందర్భంగా చైర్మన్ పులి కృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం పాఠశాలలో ఉచిత బుక్స్, డ్రెస్సులు ఉచిత బస్సు సౌకర్యం తో పాటు నాణ్యమైన భోజనం అందిస్తున్నమని సద్వినియోగం చేసుకోవాలని తల్లిదండ్రులకు వివరించారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో బోధన అందిస్తున్నారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ప్రిన్సిపల్ మాలోత్ సంగీత, మార్కెట్ డైరెక్టర్ బండి పెల్లి రాజు, ఎర్రల రాజు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.




## ప్రపంచ బాల కార్మికుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా న్యాయ విజ్ఞాన సదస్సు

**(పడకంటి శ్రీనివాస్, ప్రజాతీర్పు ప్రతినిధి, కరీంనగర్ జూన్ 12)**

ప్రపంచ బాల కార్మికుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి కె.వెంకటేష్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల (గంజ్) లో న్యాయవిజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఇట్టి న్యాయ విజ్ఞాన సదస్సులో విద్యార్థులకు బాల కార్మికుల నిర్మూలన కోసం ఉన్న చట్టాలపై అవగాహన కల్పించారు, తప్పు చేసిన నిజాయితీగా ఉండాలనీ, విద్యార్థులు చదువు పై శ్రద్ధ వహించాలని, చక్కగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరారు, ఎలాంటి చట్ట పరమైన సమస్యలు ఉన్నా కూడా తన దృష్టికి తీసుకురావాలని కోరారు ఇట్టి కార్యక్రమంలో లీగల్ ఏడ్ డిఫెన్స్ కౌన్సిల్ తణుకు మహేష్ మరియు పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో జరుగుతున్న జలదోపిడి పైన రాష్ట్ర ప్రజలు చైతన్యవంతులు కావాలి: మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి

**నర్సంపేట జూన్ 12 (ప్రజా తీర్పు)**

బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నేతలతో నిర్వహించిన అంతర్గత సమావేశంలో మాజీ శాసనసభ్యులు పెద్ద సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్రంలో జరుగుతున్న జల దోపిడి పైన రాష్ట్ర ప్రజలు రైతంగం చైతన్యం కావాలని ఈ సందర్భంగా కోరారు.. గోదావరి జలాలను ఆంధ్ర ప్రాంతానికి తరలించడానికి కాలేశ్వరం పైన అవినీతి కుట్రలు చేస్తున్న రేవంత్ సర్కార్కు ప్రజలు గుణపాఠం చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయి ఆంధ్ర ప్రదేశ్ లోని చంద్రబాబు ప్రభుత్వంతో కుమ్మక్కై ఆంధ్ర ప్రాజెక్టులకు సహకరిస్తున్న రేవంత్,తన గురువు చంద్రబాబు కోసం కాలేశ్వరం ప్రాజెక్ట్ పైన బురదజల్లే ప్రయత్నం చేస్తున్న ముఖ్యమంత్రి,

రెండు సంవత్సరాల నుంచి కాలేశ్వరం ప్రాజెక్టును పూర్తిగా వినియోగించకుండా రైతుల పొలాలను ఎండబెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం, ఆంధ్రాలో నిర్మిస్తున్న బనకచర్ల ప్రాజెక్టు కోసం గోదావరి నీటిని లిఫ్ట్ చేయడం లేదు అని తెలిపారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంతో కలిసి తెలంగాణలోని ప్రధాన సాగునీటి ప్రాజెక్టులను ఎండబెట్టే ప్రయత్నం జరుగుతుందని అన్నారు. వరంగల్ జిల్లాను సస్యశ్యామలం చేసే దేవాదుల ప్రాజెక్టు సీతారామ ప్రాజెక్టు రామప్ప పాకాల రంగాయా చెరువు లాంటి ప్రధాన



ప్రాజెక్టులను ఎండబెట్టే కుట్ర జరుగుతుంది, తెలంగాణలోని గోదావరి నది పైన నిర్మించిన ప్రాజెక్టులను ఎండబెట్టి ఆంధ్ర ప్రాంతంలో నిర్మిస్తున్న ప్రాజెక్టులకు నీటిని తరలించే కుట్రకు తెరలేపిన గురు శిష్యులు.. గోదావరి జలాల పైన తెలంగాణ నీటి వాటా కోల్పోయే ప్రమాదం ఉంది నిన్న తెలంగాణ జాతిపిత కెసిఆర్ ను గోష్ కమిషన్ ముందు పిలిపించి రాక్షసానందం పొందిన కాంగ్రెస్ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించక తప్పదు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు మంత్రులు ప్రజాప్రతినిధులు ఆరు గ్యారెంటీలు 420 హామీలు అమలు చేయలేక ప్రజలకు దూరంగా తప్పించుకు తిరుగుతున్నారు. కాంగ్రెస్ పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే దమ్ము ధైర్యం లేదు.. కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజలలో తీవ్ర వ్యతిరేకత ఉన్నందునే స్థానిక సంస్థల ఎన్నికలను ఆలస్యం చేస్తున్నారు.గ్రామాలలో పట్టణాలలో బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి మాత్రమే కనిపిస్తుంది. ఎప్పుడు ఎన్నికలు జరిగినా బిఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధిస్తుంది.అని తెలిపారు.

# హత్యాయత్నం కేసులో నిందుతునికి 05 సంవత్సరాల జైలు శిక్ష..

**రాజన్న సిరిసిల్ల జిల్లా:://**
**ప్రజా తీర్పు ప్రతినిధి సిరిసిల్ల స్టాపర్**
**బోయిన్పల్లి జూన్ 12**



హత్యాయత్నం కేసులో నిందుతునికి 05 సంవత్సరాల జైలు శిక్ష,400/- రూపాయల జరిమాన విధిస్తూ అసిస్టెంట్ సెషన్ కోర్టు న్యాయమూర్తి అజేయ్ కుమార్ జాధవ్ గురువారం తీర్పు వెల్లడించినట్లు వేములవాడ రూరల్ సి.ఐ శ్రీనివాస్ తెలిపారు.బోయినపల్లి మండలం తడగొండ గ్రామానికి చెందిన వేముల సుమ కొడుకు అయిన వేముల సాయి చరణ్ అనే వ్యక్తి తేదీ 25-10-2020 దసరా సందర్భంగా గ్రామంలోని వేంకటేశ్వర ఆలయం వద్ద జరుగు దసరా సంబరాలకు వచ్చి ఉండగా అదే గ్రామానికి చెందిన కట్ట గంగరాజు అనే వ్యక్తి మద్యం సేవించి మద్యం మత్తులో సిమెంట్ ఇటుకతో చరణ్ పై దాడి చేసి చంపడానికి ప్రయత్నం చేయగా చరణ్ తల్లి అయిన వేముల సుమ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసింది. అప్పటి ఎస్.ఐ శ్రీనివాస్ కేసు నమోదు చేయగా దర్యాప్తు అధికారులు అయిన సి.ఐ లు నవీన్ కుమార్, బన్సీలాల్ లు దర్యాప్తు అనంతరం కోర్టు లో ఛార్జ్ షీట్ దాఖలు చేయగా సి ఎం ఎస్ ఎస్.ఐ రవీంద్రనాయుడు, కానిస్టేబుల్ మధుసూదన్, కోర్టు కానిస్టేబుల్ రాజేంద్రప్రసాద్ లు కోర్టు లో సాక్ష్యులను ప్రవేశపెట్టగా ప్రాసిక్యూషన్ తరుపున అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజీ రెడ్డి వాధించగా కేసు పూర్వపాలను పరిశీలించారు. అసిస్టెంట్ సెషన్ కోర్టు న్యాయమూర్తి అజేయ్ కుమార్ జాధవ్ నిందుతునికి 05 సంవత్సరాల జైలు శిక్ష,400 రూపాయల జరిమాన విధించినట్లు వేములవాడ రూరల్ సి.ఐ శ్రీనివాస్ తెలిపారు.పైకేసులో నింధితునికి శిక్ష పడేలా కృషి చేసిన అప్పటి విచారణ అధికారులు సి.ఐ లు నవీన్, బన్సీలాల్, ఎస్.ఐ శ్రీనివాస్ ప్రస్తుత సి.ఐ శ్రీనివాస్ ఎస్.ఐ రాజ్ కుమార్ లను అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజీ రెడ్డి, సి ఎం ఎస్ ఎస్.ఐ రవీంద్రనాయుడు, సి ఎం ఎస్ కానిస్టేబుల్ మధుసూద్దన్ కోర్ట్ కానిస్టేబుల్ రాజేంద్రప్రసాద్ లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.



## నేడు కోడెల పంపిణీ కార్యక్రమం

- కోడెల కొరకు ఆన్లైన్, ఎమ్మార్వో, ఆర్డీవో మున్సిపల్ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకున్న రైతులు రావాలి
- అవసరమైన ధృవీకరణ పత్రాలు వెంట తీసుకురావాలి
- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**ప్రజా తీర్పు ప్రతినిధి సిరిసిల్ల స్టాపర్ ,వేములవాడ జూన్ -12**

ఈ నెల 13వ తేదీన శుక్రవారం ఉదయం 09.00 గంటలకు వేములవాడ తిప్పాపూర్ లోని గోశాలలో కోడెలను పంపిణీ చేయనున్నట్లు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆన్లైన్లో జిల్లా వెబ్సైట్ గాని ఆఫ్లైన్లో స్థానిక ఎమ్మార్వో, ఆర్డీవో మున్సిపల్ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకున్న రైతులు ధృవీకరణ పత్రాలతో రావాలని సూచించారు. అర్హులైన ప్రజలు, రైతులకు మాత్రమే జియో ట్యాగింగ్ కలిగి ఉన్న కోడెలను పంపిణీ చేయనున్నామని స్పష్టం చేశారు. జియో ట్యాగింగ్, వెబ్సైట్ లో రైతుల వివరాలు నమోదు చేయడంతో కోడెలు పక్కదారి పట్టే అవకాశం ఉండదని, భవిష్యత్తులో వాటి సంరక్షణను పరిశీలించవచ్చని కలెక్టర్ తెలిపారు. కోడెలను తీసుకువెళ్లే రైతులు వాటి సంరక్షణ బాధ్యతను సక్రమంగా పక్కాగా చూసుకోవాలని సూచించారు.

## మోదీ, షా రాజీనామా చేయాలి.. విమాన దుర్ఘటనపై సుబ్రమణ్యస్వామి

అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంపై స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా దర్యాప్తు జరగాలంటే ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, పౌర విమానయాన శాఖ మంత్రి కె రామ్మోహన్ నాయుడు తమ పదవులకు రాజీనామా చేయాల్సిందేనని బీజేపీ సీనియర్ నాయకుడు సుబ్రమణ్య స్వామి డిమాండు చేశారు. 1956లో అరియలూరు రైలు ప్రమాదం జరిగిన తర్వాత అప్పటి రైల్వే మంత్రి లాల్ బహదూర్ శాస్త్రి రాజీనామా చేసిన ఉదంతాన్ని ఆయన ఉదహరించారు. అదే నైతికతతో ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులు అమిత్ షా, రామ్మోహన్ నాయుడు రాజీనామా చేయాలని ఆయన డిమాండు చేశారు.

# పేదవారి పోదరిల్లు ఇందిరమ్మ ఇండ్లు



- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముక్కిసరత్నాకర్ రెడ్డి
- లబ్ధిదారులకు ఇండ్ల పత్రాల పంపిణీ

**కొప్పరపు రాజి రెడ్డి ప్రజా తీర్పు ప్రతినిధి బెజ్జంకి**

పేదవాడి పొదరిల్లు ఇందిరమ్మ ఇండ్లు అని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముక్కిసారత్నాకర్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో లక్ష్మీపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరి పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య రత్నాకర్ రెడ్డి మాట్లాడుతూ గత ముఖ్యమంత్రి వైయస్సార్ హయాంలో ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ చేశామని మళ్లీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారులకు వచ్చిన తర్వాత ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసామని పేర్కొన్నారు. బి ఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో మండలంలో కొన్ని గ్రామాల్లోనే డబుల్ బెడ్ రూమ్ లు మంజూరు చేశారని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామము లేదు అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ చిలువేరు శ్రీనివాసరెడ్డి, గ్రామపంచాయతీ కార్యదర్శి చిలుకల అనుష రెడ్డి రామకృష్ణారెడ్డి, యూత్ అధ్యక్షుడు గంగాధర హరీష్, ముఖిస శ్రీనివాస్ రెడ్డి పాశం అనిల్ రాజిరెడ్డి నరసింహారెడ్డి లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాలం వరద నష్ట నివారణపై కలెక్టర్లకు మంత్రి పొంగులేటి సూచనలు

**నిర్మల్ జిల్లా ప్రతినిధి,జూన్12(ప్రజాతీర్పు):**

రాష్ట్రంలో వర్షాకాలం నేపథ్యంలో వరదల కారణంగా జరిగే నష్టాన్ని నివారించేందుకు అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సూచించారు. గురువారం హైదరాబాద్ లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో కృష్ణ, గోదావరి నదుల పరివాహక జిల్లాల కలెక్టర్లతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఈసారి సాధారణం కంటే అధిక వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ హెచ్చరించిందని, అందుకే అధికారులు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. అన్ని శాఖల సమన్వయంతో వరదల వల్ల ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. గతంలో వరదలతో నష్టం జరిగిన ప్రాంతాల్లో ముందే రక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. భారీ వర్షాలు, వరదల వల్ల తలెత్తే ఏమైనా సమస్యలు, నివేదికలను తక్షణమే ప్రభుత్వానికి అందజేయాలన్నారు. సమావేశంలో నిర్మల్



జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, జిల్లాలో గతంలో సంభవించిన వరదలపై అధ్యయనం చేసి ఇప్పటికే సంబంధిత శాఖల అధికారులతో సమీక్షలు నిర్వహించామని, ఎలాంటి అపాయాలు లేకుండా ముందస్తుగా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమావేశంలో ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్, హైడ్రా కమిషనర్ రంగనాథ్, ఆయా జిల్లాల కలెక్టర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## బెంజ్ నుంచి సరికొత్త మాడల్.. ధర రూ.4.3 కోట్లు

జర్మనీకి చెందిన లగ్జరీ కార్ల తయారీ సంస్థ మెర్సిడెజ్-బెంజ్..సరికొత్తగా జీ సీరిస్ మాడళ్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఏఎంజీ జీ 63 కలెక్టర్ ఎడిషన్‌గా విడుదల చేసిన ఈ మాడల్ ధర రూ.4.3 కోట్లుగా నిర్ణయించింది. కేవలం 30 యూనిట్లు మాత్రమే విక్రయిస్తున్నది.

## బీవోఎం వడ్డీరేట్ల తగ్గింపు

ప్రభుత్వరంగ సంస్థ బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర(బీవోఎం) వడ్డీరేట్లను అర శాతం వరకు తగ్గిస్తున్నట్టు ప్రకటించింది. దీంతో గృహ, వాహన, విద్యా రుణాలతోపాటు రెపో లింక్డ్ లెండింగ్ రేటుతో అనుసంధానమైన అన్ని రకాల రుణాలపై వడ్డీరేట్లు దిగివచ్చాయి. తగ్గిన వడ్డీరేట్లు ఈ నెల 10 నుంచే అమలులోకి వచ్చాయని బ్యాంక్ పేర్కొంది. బ్యాంక్ తీసుకున్న తాజా నిర్ణయంతో 7.35 శాతం ప్రారంభంతో గృహ రుణాలు, 7.7 శాతం ప్రారంభంతో వాహన రుణాలు లభించనున్నాయి. బ్యాంకింగ్ రంగంలో ఇదే అతి తక్కువ వడ్డీరేట్లు కావడం విశేషం. మరోవైపు, బ్యాంక్ ఆఫ్ బరోడా మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ బేస్డ్ లెండింగ్ రేటుని ఐదు బేసిస్ పాయింట్లు తగ్గించింది. నెల నుంచి ఏడాది లోపు కాలపరిమితి కలిగిన రుణాలకు ఈ తగ్గింపు వర్తించనున్నది.




## పన్ను చెల్లింపుదారులకు శుభవార్త.. ఐటీఆర్-యూపై ఆ నిబంధన తెలుసా?

పన్ను చెల్లింపుదారులకు పెద్ద ఉపశమనం కలిగించే విధంగా కేంద్ర బడ్జెట్-2025లో కీలక నిర్ణయం తీసుకున్నారు. అప్‌డేటెడ్ ఐటీ రిటర్న్‌లను (ఐటీఆ-యూ) దాఖలు చేయడానికి గడువును సంబంధిత అంచనా సంవత్సరం ముగిసిన తర్వాత 2 సంవత్సరాల నుండి 4 సంవత్సరాలకు పొడిగించింది. అంట మీరు నాలుగు సంవత్సరాల క్రితం వరకు చేసిన ఫైలింగ్‌లను సరిదిద్దాల్సి వస్తే ఇప్పుడు మీకు కొత్త అవకాశం ఉంటుంది. కేంద్ర తీసుకొచ్చిన ఈ తాజా నిబంధన గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 139(8ఏ) కింద 2022 బడ్జెట్‌లో ప్రవేశపెట్టిన ఐటీఆర్-యూ ద్వారా వర్తించే పన్ను, వడ్డీ, అదనపు రుసుమును చెల్లించాల్సి ఉంటుంది. ఇలా చెల్లింపులు చేసిన పన్ను చెల్లింపుదారులు తమ ఆదాయపు పన్ను రిటర్న్‌లను నిర్దిష్ట వ్యవధిలో స్వచ్ఛందంగా అప్‌డేట్ చేయడానికి అనుమతి ఉంటుంది. ముఖ్యంగా ప్రాసిక్యూషన్ లేదా భారీ పరిశీలనను ఎదుర్కోకుండా వ్యక్తులు, వ్యాపారస్తులకు ఇది సువర్ణ అవకాశం అని నిపుణులు చెబుతున్నారు. 2025 బడ్జెట్‌కు ముందు ఈ విండో అసెస్‌మెంట్ సంవత్సరం చివరి నుంచి 24 నెలలకు (2 సంవత్సరాలు) పరిమితం చేశారు. అయితే ఏప్రిల్ 1, 2025 నుంచి (బడ్జెట్ 2025 ప్రకటన తర్వాత), ఈ విండోను 48 నెలలకు (4 సంవత్సరాలు) రెట్టింపు చేశారు. ఆదాయపు పన్ను నిబంధనలు రిటర్న్‌లను దాఖలు చేయడానికి గడువు తేదీ తర్వాత కూడా సెక్షన్ 139(4)/ సవరించిన రిటర్న్‌ను సెక్షన్ 139(5) కింద ఆలస్యంగా దాఖలు చేయడానికి అనుమతిస్తాయి. అయితే పేర్కొన్న రిటర్న్‌లను అసెస్‌మెంట్ సంవత్సరం (ఏవై) డిసెంబర్ 31 వరకు మునుపటి సంవత్సరం (పీవై)కి మాత్రమే దాఖలు చేయవచ్చు. అయితే సంబంధిత అసెస్‌మెంట్ సంవత్సరం ముగింపు నుంచి 4 సంవత్సరాల వరకు అప్‌డేటెడ్ రిటర్న్ (ఐటీఆర్-యూ)ను 139(8ఏ) కింద దాఖలు చేయవచ్చని నిపుణులు చెబుతున్నారు. అయితే ఇలా దాఖలు చేసే సమయంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అసెస్‌మెంట్ సంవత్సరం ముగిసిన 12 నెలల్లోపు ఐటీఆర్-యూ దాఖలు చేస్తే ప్రకటించిన పన్నులో 25 శాతం (లేదా అదనపు పన్ను) చెల్లించాలి. అదేవిధంగా అసెస్‌మెంట్ సంవత్సరం ముగిసిన 24 నెలల్లోపు, 36 నెలల్లోపు (బడ్జెట్ 2025 ద్వారా చేర్చారు). 48 నెలల్లోపు (బడ్జెట్ 2025 ద్వారా చేర్చారు). ఐటీఆర్-యూ దాఖలు చేసినందుకు అదనపు పన్నులో 50 శాతం నుంచి 70 శాతం చెల్లించాలి. అప్‌డేటెడ్ రిటర్న్‌ను ఒక నిర్దిష్ట సంవత్సరానికి ఒకసారి మాత్రమే దాఖలు చేయవచ్చు నష్టాలను క్లెయిమ్ చేయడానికి లేదా పన్ను బాధ్యతలో తగ్గింపు లేదా వాపసు పెరుగుదలకు ఐటీఆర్-యూ దాఖలు చేయలేరు.

## ఐటీ రైడ్స్ భయమా?.. ఇంట్లో ఎంత డబ్బు ఉంచుకోవచ్చు.. ఈ ఆధారాలు లేకుంటే చిక్కులే!



ఇంట్లోనో, ఆఫీసులోనో, చేతిలోనో ఎంత నగదు ఉండొచ్చన్న చర్చ తరచుగా జరుగుతుంటుంది. "అమ్మో! ఇంట్లో ఎక్కువ డబ్బు పెట్టుకుంటే ఐటీ రైడ్స్ వస్తాయి" అన్న భయం చాలామందిలో ఉంది. వార్తల్లో తరచుగా 'రొట్టెలు కాల్చినంత డబ్బు స్వాధీనం' వంటి శీర్షికలు కనిపించడంతో ఈ భయం మరింత పెరుగుతుంది. కానీ, నిజంగానే నగదు నిల్వపై పరిమితులున్నాయా? చట్టం ఏం చెబుతుంది? నిజానికి, భారతదేశంలో నగదు నిల్వపై ఎటువంటి చట్టపరమైన పరిమితులు లేవు. మీరు ఎంత డబ్బునైనా ఇంట్లో, ఆఫీసులో, చేతిలో ఉంచుకోవచ్చు. దీనిపై ఎలాంటి నియంత్రణలు, నిబంధనలు లేవు. ఆదాయపు పన్ను శాఖ కూడా 'ఇంతే నగదు ఉంచుకోవాలి' అని ఎక్కడా నిర్వచించలేదు. మరి, ఐటీ అధికారులు డబ్బు ఎందుకు స్వాధీనం చేసుకుంటారు? ఇక్కడే అసలు విషయం ఉంది. డబ్బు ఎంత ఉంది అన్నది కాదు, ఆ డబ్బు ఎక్కడి నుంచి వచ్చింది అన్నదే కీలకం. మీ దగ్గర ఉన్న ప్రతి పైసాకు సరైన ఆధారం ఉండాలి. జీతంగా సంపాదించినదా, ఆస్తి అమ్మినదా, వ్యాపారం ద్వారా వచ్చినదా%ా% ఇలా డబ్బు వచ్చిన మార్గం చట్టబద్ధమైనదై ఉండాలి.

### ఆధారమే కీలకం

ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 68, 69బి ప్రకారం, ఆదాయానికి మించి కూడబెట్టిన ఆస్తులు, నగదు గురించి వివరించాల్సి ఉంటుంది. ఒక వ్యక్తి వద్ద స్వాధీనం చేసుకున్న నగదుకు అతను సరైన వివరణ ఇవ్వలేకపోతే, అది లెక్కల్లో చూపని ఆదాయంగా పరిగణించబడుతుంది. అప్పుడు ఆ మొత్తంపై 78 శాతం వరకు భారీ జరిమానా విధించవచ్చు. కట్టలు కట్టలుగా డబ్బు ఉన్నా, ప్రతి రూపాయికి సరైన పత్రాలు, సంపాదన మార్గం, పన్ను చెల్లింపు రుజువులు చూపిస్తే సరిపోతుంది.

# కుప్పకూలిన విమాన షేర్లు.. ఎయిర్ ఇండియా ప్రమాదంతో నష్టాలు

- స్టాక్ మార్కెట్లలో అమ్మకాల ఒత్తిడి
- భారీగా పడిపోయిన ఇండిగో షేర్ విలువ
- బోయింగ్ షేర్లూ ఢమాల్





గుజరాత్‌లో జరిగిన ఎయిర్ ఇండియా ఘోర విమాన ప్రమాదం.. దేశీయ స్టాక్ మార్కెట్లనూ ప్రభావితం చేసింది. అహ్మదాబాద్‌లోని అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి గురువారం మధ్యాహ్నం లండన్‌కు బయలుదేరిన ఫ్లైట్.. టేకాఫ్ అయిన కొద్దిసేపటికే కుప్పకూలింది. ఈ నేపథ్యంలో అటు బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ), ఇటు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ)ల్లో నమోదైన ఆయా విమానయాన రంగ కంపెనీల షేర్లు పెద్ద ఎత్తునే అమ్మకాల ఒత్తిడికి లోనయ్యాయి. మదుపరులు భారీగా పెట్టుబడుల ఉపసంహరణకు దిగారు.

### ఇండిగోకు గట్టి దెబ్బ

దేశీయ విమానయాన రంగ దిగ్గజ సంస్థ ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్ లిమిటెడ్ (ఇండిగో) షేర్ల విలువ భారీగా క్షీణించింది. ఈ ఒక్కరోజే ఎన్ఎస్ఈలో ఇండిగో స్టాక్ ధర రూ.187 పతనమైంది. ఇది కంపెనీ షేర్ విలువలో 3.3 2 శాతానికి సమానం. చివరకు రూ.5,444 వద్ద స్థిరపడింది. ప్రమాద ఘటనతో విమాన ప్రయాణ రక్షణపై ఏర్పడిన భయాలు ఎయిర్‌లైన్ స్టాక్స్‌ను ఒక్కసారిగా సెల్లింగ్ ప్రెషర్‌లోకి నెట్టాయని మార్కెట్ నిపుణులు ట్రేడింగ్ సరళిని విశ్లేషిస్తున్నారు.

### అనుబంధ రంగాల్లోనూ..

విమానయాన అనుబంధ రంగాల కంపెనీల షేర్లూ నష్టాలకు గురయ్యాయి. యునిమెక్ ఏరోస్పేస్, హిందుస్థాన్ ఏరోనాటిక్స్, భారత్ డైనమిక్స్, తనేజా ఏరోస్పేస్, టాల్ ఎంటర్‌ప్రైజెస్, ఎం టార్ టెక్నాలజీస్, ఆజాద్ ఇంజినీరింగ్ తదితర కం పెనీల షేర్ల విలువ 4.20 శాతం-1.34 శాతం వరకు పడిపోయింది.

ప్రమాదానికి లోనైన ఎయిర్ ఇండియా విమా నం.. బోయింగ్ సంస్థది కావడంతో సహజంగానే ఆ కంపెనీ షేర్లు నష్టాల్లోకి జారుకున్నాయి. గురువారం అమెరికా స్టాక్ మార్కెట్ల ట్రేడింగ్‌లో ఒకానొక దశలో 8 శాతం వరకు పడిపోయాయి. ఆ తర్వాత కోలుకున్నా.. 5 శాతం నష్టాల్లోనే కదలాడుతున్నాయి. ఈ ప్రమాదంతో బోయింగ్ విమానాల అమ్మకాలు ప్రభావితం కావచ్చని, ప్రపంచ దేశాల నుంచి ఆర్డర్లు తగ్గిపోవచ్చన్న అంచనాలు ఈ అమెరికా కంపెనీ ఇన్వెస్టర్లను భయపెడుతున్నాయి.

### సెన్సెక్స్ 823 పాయింట్లు డౌన్

దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం భారీ నష్టాల్లో ముగిశాయి. సెన్సెక్స్ 823.16 పాయింట్లు దిగజారి 81,691.98 వద్ద ముగిసింది. ఇక ఎన్ఎస్ఈ సూచీ నిఫ్టీ సైతం 253.20 పాయింట్లు లేదా 1.01 శాతం కోల్పోయి 24, 888.20 వద్ద స్థిరపడింది. దీంతో వరుస లాభాలకు బ్రేక్ పడ్డట్టైంది. అంతర్జాతీయ స్టాక్ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలు, మిడిల్‌ఈస్ట్ దేశాల్లో ఉద్రిక్తతల నడుమ ఉదయం ఆరంభం నుంచే సూచీలు నష్టాల్లో నడిచాయి.

### ఒక్కరోజే రూ.5.98 లక్షల కోట్లు ఔట్

స్టాక్ మార్కెట్ నష్టాలతో ఈ ఒక్కరోజే మదుపరుల సంపద లక్షల కోట్ల రూపాయల్లో ఆవిరైపోయింది. బీఎస్ఈ నమోదిత కంపెనీల షేర్ల విలువ రూ.5,98,759.27 కోట్లు హరించుకుపోయింది. దీంతో మదుపరుల సంపద రూ.4,49,58,383.92 కోట్లకు పరిమితమైంది. అంతర్జాతీయ మార్కెట్లు, వీక్లీ ఎఫ్అండ్‌వో గడువు ముగియడం కూడా మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీసినట్టు చెప్తున్నారు.

# కీలక ఖనిజాన్వేషణలో సింగరేణి

సింగరేణి తాజాగా కీలక ఖనిజాల అన్వేషణ, పరిశోధన రంగాల్లో తొలి అడుగు వేసింది. ఈ దిశగా సీఎస్ఐఆర్(కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసర్చ్), ఐఎంఎంటీ (ఇనిస్టిట్యూట్ ఆఫ్ మినరల్స్ అండ్ మెటీరియల్స్ టెక్నాలజీ)తో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నది. గురువారం ఒడిశా రాజధాని భువనేశ్వర్‌లో నీతి ఆయోగ్ సభ్యుడు, డీఆర్డీవో రిటైర్డ్ డైరెక్టర్ జనరల్ వీకే సారస్వత్ సమక్షంలో సింగరేణి జీఎం (ఎక్స్‌ప్లోరేషన్) బీ శ్రీనివాస్, జీఎం(బీడీ అండ్ఎస్పీ) రామదాసు, సీఎస్ఐఆర్, ఐఎంఎంటీ చీఫ్ సైంటిస్ట్..హైడ్రో మెటలర్జీ డిపార్ట్‌మెంట్ హెడ్ డాక్టర్ కాళీ సంజయ్ అగ్రిమెంట్‌పై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా సింగరేణి చైర్మన్ బలరాం మాట్లాడుతూ%ా% వ్యాపార విస్తరణలో భాగంగా ప్రభుత్వాల సూచనల మేరకు కీలక ఖనిజాల అన్వేషణలోకి అడుగు పెట్టామన్నారు. ఈ రంగంలో సీఎస్ఐఆర్-ఐఎంఎంటీలు సాంకేతిక సహకారం అందిస్తాయని వెల్లడించారు. సింగరేణి ఓపెన్ కాస్టుల్లో రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ ఉన్నట్లు ప్రాథమికంగా నిర్ధారణ అయిందని తెలిపారు. అలాగే ఎన్టీపీసీ నుంచి విద్యుత్ ఉత్పత్తి సమయంలో విడుదలయ్యే ఫ్లైయాష్‌లోనూ ఈ మూలకాలను కనుగొన్నారన్నారు. మణుగూరు సమీపంలోని దుర్గంగుట్ట బ్లాక్‌లో సగటున 266.21 పీపీఎం స్థాయిలో రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ ఉన్నట్లు జీఎస్ఐ నిర్ధారించిందని, మొత్తంగా సింగరేణి గనుల్లో లాంథనం, సీరియం లాంటి ఆరు రకాల రేర్ ఎర్త్ ఎలిమెంట్స్, ఇట్రిడియం, స్కాండియం, డిస్ప్రోజియం లాంటి హెవీ రేర్ ఎర్త్ మూలకాల ఉనికిని గుర్తించామన్నారు.



## ఇక బంగారం కొనడం కష్టమే.. మళ్లీ భారీగా పెరిగిన ధరలు..

రెండు నెలల క్రితం లక్ష రూపాయలను ఢీకొట్టిన బంగారం ధర ఆ తర్వాత మెల్లిగా తగ్గుతూ వచ్చింది. ఈ క్రమంలోనే.. గురువారం బంగారం ధర భారీగా పెరిగింది. 10 గ్రాముల స్వచ్ఛమైన బంగారం ధర లక్ష మార్కుకు చేరువైంది. దేశీయంగా 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 99,280గా ఉంది. కిలో వెండి ధర ఒక లక్షా 9వేలు పలుకుతోంది. అయితే.. ప్రాంతాల వారీగా బంగారం ధరలు మారు తుంటాయి.. దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం ధరలు ఎలా ఉన్నాయో తెలుసుకోండి.. హైదరాబాద్ లో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.880 పెరిగి రూ.99,280 కి చేరింది. ఇక 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.800 పెరిగి రూ.91,000 లుగా ఉంది. కేజీ వెండిపై రూ.100 తగ్గి రూ. 1,18,900గా ఉంది. విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.880 పెరిగి రూ.99,280 కి చేరింది.

# కొత్తగా ఉద్యోగం వచ్చిందా? ఆ విషయంలో కచ్చితమైన ప్లానింగ్ ఉండాల్సిందే..!

ప్రస్తుతం డిగ్రీ లేదా ఇంజినీరింగ్ ఫైనల్ ఇయర్‌లో చేరే వారికి ఉద్యోగం అనేది ఓ ఎమోషన్. తమ సొంత కాళ్లపై తాము నిలబడతామనే నమ్మకం కోసం చాలా మంది యువత కొత్త ఉద్యోగాల కోసం చూస్తూ ఉంటారు. అయితే ఉద్యోగం వస్తేనే సరిపోదని ఉద్యోగం వచ్చిన తర్వాత నుంచి ఫైనాన్షియల్ ప్లానింగ్ చాలా ముఖ్యమని నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో కొత్త ఉద్యోగం వచ్చిన వాళు మొదటి ఉద్యోగం చేసిన వారు కచ్చితంగా ఆర్థిక పరిస్థితులను తిరిగి గాడిలో పెట్టాలని లక్ష్యంగా ఉంచుకోవాలని నిపుణులు చెబుతున్నారు. ఇలా చేయడానికి ఆర్థిక ప్రణాళిక చాలా ముఖ్యమని వివరిస్తున్నారు. మంచి ఆర్థిక ప్రణాళిక మీ ఖర్చులపై స్పష్టత, నియంత్రణను తీసుకురావడమే కాకుండా దీర్ఘకాలిక ఆర్థిక శ్రేయస్సుకు బలమైన పునాది వేస్తుందని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఆర్థిక ప్రణాళిక విషయంలో తెలుసుకోవాల్సిన ముఖ్య సమాచారాన్ని చూద్దాం.




### ఆర్థిక స్థితి

మీ ఆర్థిక స్థితి గురించి స్పష్టమైన అవగాహన పొందడం చాలా ముఖ్యం. మీ ఆస్తుల నుంచి మీ అప్పులను తీసివేయడం ద్వారా మీ నికర విలువను లెక్కించాలి. ఖర్చు విధానాలు, పొదుపు ప్రాంతాలను గుర్తించడానికి మీ నెలవారీ ఆదాయం, ఖర్చులను ట్రాక్ చేయాలి. అలాగే మీ ప్రస్తుత పొదుపులు, పెట్టుబడి హోల్డింగ్‌లు, బాకీ ఉన్న అప్పులు, ఇప్పటికే ఉన్న బీమా కవరేజీని కూడా పరిశీలించాలి. ఈ స్వీయ అంచనా మీకు సమాచారంతో కూడిన ప్రణాళికతో ముందుకు సాగడానికి అవసరమైన స్పష్టతను ఇస్తుంది.

### ఆర్థిక లక్ష్యాలు

స్మార్ట్ ఫ్రేమ్‌వర్క్‌ని ఉపయోగించి స్వల్పకాలిక (1%-%3 సంవత్సరాలు), దీర్ఘకాలిక (5ం సంవత్సరాలు) లక్ష్యాలను ఏర్పరచుకోవాలి. ఇంటి కోసం పొదుపు చేయడం, పదవీ విరమణ కోసం పెట్టుబడి పెట్టడం లేదా మీ పిల్లల విద్యకు నిధులు సమకూర్చడం వంటివి ఉండవచ్చు. స్పష్టమైన లక్ష్యాలు మీ ప్రణాళిక ఉద్దేశ్యం మరియు దిశను అందిస్తాయి.

### వాస్తవిక బడ్జెట్

50/30/20 నియమాన్ని ఉపయోగించి మీ బడ్జెట్‌ను రూపొందించుకోవాలి. మీ ఆదాయంలో 50 శాతం నిత్యావసరాలకు, 30 శాతం విచక్షణా ఖర్చులకు, 20 శాతం పొదుపు మరియు రుణ చెల్లింపులకు కేటాయించండి. మీ ఖర్చు అలవాట్లను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలి. మీరు మీ ఆదాయానికి తగ్గట్టుగా జీవిస్తున్నారని, మీ లక్ష్యాల వైపు స్థిరంగా పనిచేస్తున్నారని నిర్ధారించుకోవడానికి అవసరమైన చోట సర్దుబాటు చేయాలి.

### అత్యవసర నిధి

మూడు నుంచి ఆరు నెలల జీవన వ్యయాలను ప్రత్యేక, సులభంగా యాక్సెస్ చేయగల ఖాతాలో పక్కన పెట్టాలి. ఈ నిధి వైద్య అత్యవసర పరిస్థితులు, ఉద్యోగ నష్టం లేదా అత్యవసర మరమ్మతులు వంటి ఊహించని సంఘటనలకు ఆర్థిక పరిపుష్టిగా పనిచేస్తుంది. సంక్షోభంలో అప్పులను నివారించడానికి మీకు సహాయపడుతుంది.

### అధిక వడ్డీ అప్పులు

ముఖ్యంగా క్రెడిట్ కార్డ్ బ్యాలెన్స్‌ల వంటి అధిక వడ్డీ రేట్లు ఉన్న అప్పులను చెల్లించడం అత్యంత ప్రాధాన్యతగా ఉండాలి. విలువ తగ్గుతున్న ఆస్తులపై కొత్త అప్పులను నివారించడం గురించి జాగ్రత్త వహిం

### బీమాజి

ఆర్థిక రక్షణకు బీమా చాలా అవసరం. మీ కుటుంబ భవిష్యత్తును కాపాడుకోవడానికి మీకు టర్మ్ లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీ ఉండడం చాలా ముఖ్యం. ఆరోగ్యం, ప్రమాద బీమా కూడా అంతే ముఖ్యమైనవి. అవి మీ పొదుపును కోల్పోకుండా వైద్య ఖర్చులను భరించడంలో సహాయపడతాయి. మీ జీవనశైలి అవసరాల ఆధారంగా మీరు వాహన, గృహ లేదా ప్రయాణ బీమా వంటి ఇతర కవరేజీని కూడా పరిగణించవచ్చు.

# ఆసీస్‌కు ఆధిక్యం.. ఫస్ట్ ఇన్నింగ్స్‌లో దక్షిణాఫ్రికా 138 ఆలౌట్




**ఆసీస్‌కు ఆధిక్యం.. ఫస్ట్ ఇన్నింగ్స్‌లో దక్షిణాఫ్రికా 138 ఆలౌట్ దక్షిణాఫ్రికాతో లార్డ్స్ వేదికగా జరుగుతున్న ప్రపంచ టెస్ట్ చాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) ఫైనల్ పోరులో డిఫెండింగ్ చాంపియన్ ఆస్ట్రేలియా కీలక ఆధిక్యం సాధించింది. తొలి ఇన్నింగ్స్‌లో తక్కువ స్కోరుకే వెనుదిరిగినా బంతితో సఫారీల పనిపట్టిన కంగారూలు.. రెండో రోజు ఆట ముగిసే సమయానికి 218 పరుగుల భారీ ఆధిక్యంతో మ్యాచ్‌పై పట్టు బిగించారు.**

లార్డ్స్: దక్షిణాఫ్రికాతో లార్డ్స్ వేదికగా జరుగుతున్న ప్రపంచ టెస్ట్ చాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) ఫైనల్ పోరులో డిఫెండింగ్ చాంపియన్ ఆస్ట్రేలియా కీలక ఆధిక్యం సాధించింది. తొలి ఇన్నింగ్స్‌లో తక్కువ స్కోరుకే వెనుదిరిగినా బంతితో సఫారీల పనిపట్టిన కంగారూలు.. రెండో రోజు ఆట ముగిసే సమయానికి 218 పరుగుల భారీ ఆధిక్యంతో మ్యాచ్‌పై పట్టు బిగించారు. రెండో రోజు ఆటలో దక్షిణాఫ్రికాను 138 పరుగులకే కట్టడి చేసిన కమిన్స్ సేన.. తొలి ఇన్నింగ్స్‌లో 74 పరుగుల విలువైన ఆధిక్యం దక్కించుకుంది. ఆ తర్వాత రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్‌కు వచ్చి ఆట ముగిసే సమయానికి 144/8 చేసింది. సఫారీ పేసర్లు లుంగి ఎంగిడి (3/35), కగిసో రబాడా (3/44), వియాన్ మల్డర్ (1/14) ధాటికి టాపార్డర్, మిడిలార్డర్ విలవిల్లాడినా వికెట్ కీపర్ బ్యాటర్ అలెక్స్ క్యారీ (43), మిచెల్ స్టార్క్ (16లి) నిలబడటంతో కంగారూలు 200ం లీడ్ సాధించారు. అంతకుముందు ఆసీస్ సారథి పాట్ కమిన్స్ (6/28) విజృంభణతో దక్షిణాఫ్రికా కుదేలైంది. తొలి రోజు మాదిరిగానే పచ్చిక పిచ్‌పై ఇరు జట్ల పేసర్ల ధాటికి బ్యాటర్లు అష్టకష్టాలు పడ్డారు. రెండో రోజు 13 వికెట్లు నేలకూలగా అవన్నీ పేసర్లకే దక్కాయి. కాగా పేసర్లకు అనుకూలిస్తున్న లార్డ్స్ పిచ్‌పై సఫారీలకు లక్ష్య ఛేదన అంత సులువేం కాదు. మూడో రోజు ఆట తొలి సెషన్‌లో ఆసీస్ తోకను కత్తిరించి.. ఛేదనలో వికెట్లను కాపాడుకుంటేనే ఆ జట్టు బతికి బట్ట కట్టే అవకాశాలుంటాయి.

## 218 పరుగుల లీడ్‌లో కంగారూలు రెండో ఇన్నింగ్స్‌లో 144/8

### ఫస్ట్ సెషన్‌లో నిలకడ

ఓవర్ నైట్ స్కోరు 43/4తో రెండో రోజు ఆట ఆరంభించిన దక్షిణాఫ్రికా తొలి సెషన్‌లో నిలకడగా ఆడింది. కెప్టెన్ టెంబ బవుమా, బెడింగ్హామ్ ఆసీస్ పేస్ త్రయాన్ని సమర్థవంతంగా అడ్డుకున్నారు. స్టార్క్ 25వ ఓవర్లో బవుమా.. రెండు బౌండరీలు సాధించి సఫారీ స్కోరును 50 పరుగుల మార్కును దాటించాడు. కమిన్స్ వేసిన ఓవర్‌లో స్కేర్ లెగ్ దిశగా భారీ సిక్సర్‌తో అలరించాడు. కానీ అతడే వేసిన 40వ ఓవర్లో ఆఫ్‌సైడ్ వేసిన బంతిని బవుమా కవర్స్ దిశగా డ్రైవ్ చేయబోయి.. లబూషేన్ అద్భుతమైన క్యాచ్‌తో పెవిలియన్ చేరాడు. దీంతో 64 పరుగుల ఐదో వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. బవుమా స్థానంలో వచ్చిన వెరీన్‌తో కలిసి బెడింగ్హామ్ సఫారీ ఇన్నింగ్స్‌ను నడిపించాడు. ఫస్ట్ సెషన్‌లో సౌతాఫ్రికా 27 ఓవర్లలో ఒక వికెట్ కోల్పోయి 78 పరుగులు చేసింది.

### 8 ఓవర్లు.. 12 పరుగులు.. 5 వికెట్లు..

లంచ్ తర్వాత ఆసీస్ సారథి కమిన్స్ విజృంభణతో సఫారీ తొలి ఇన్నింగ్స్ కథ 8.1 ఓవర్లలోనే ముగిసింది. 49 ఓవర్లలో 121/5తో భోజన విరామానికి వెళ్లిన దక్షిణాఫ్రికా.. 12 పరుగుల వ్యవధిలో చివరి ఐదు వికెట్లు కోల్పోయింది. లంచ్ తర్వాత కమిన్స్ ఒకే ఓవర్లో.. వెరీన్, మార్కో యాన్సెన్‌ను ఔట్ చేసి ఆ జట్టును కోలుకోలేని దెబ్బకొట్టాడు. మరో రెండు ఓవర్ల తర్వాత అతడే.. సఫారీలు భారీ ఆశలు పెట్టుకున్న బెడింగ్హామ్‌నూ ఔట్ చేసి ఐదు వికెట్ల ఘనతను అందుకున్నాడు. కేశవ్ మహారాజ్ (7) రనౌట్ అవగా రబాడా (1) వెబ్‌స్టర్‌కు క్యాచ్ ఇవ్వడంతో దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్‌కు తెరపడింది. దీంతో కంగారూలకు తొలి ఇన్నింగ్స్‌లో 74 పరుగుల ఆధిక్యం దక్కింది.




## భారత్‌లో తొలి రగ్బీ ప్రీమియర్ లీగ్

భారత్‌లో తొలి రగ్బీ ప్రీమియర్ లీగ్‌కు వేళయైంది. ఈ నెలలో మొదలుకానున్న లీగ్ ఆధారిత రగ్బీ ఎస్ టోర్నీలో వివిధ దేశాల ప్లేయర్లు బరిలోకి దిగుతున్నారు. అంతర్జాతీయ స్థాయి ప్లేయర్లతో కలిసి తమ ప్రతిభకు మెరుగులు అద్దుకునేందుకు దేశ రగ్బీ ఆటగాళ్లకు మంచి అవకాశమని నిర్వాహకులు పేర్కొన్నారు. జీఎంఆర్ రగ్బీ ప్రీమియర్ లీగ్ కోసం ఇండియన్ రగ్బీ ఫుట్‌బాల్ యూనియన్(ఐఆర్ఎఫ్‌యూ)తో క్యాప్‌జెమిని సంస్థ తమ భాగస్వామ్యాన్ని అందించనుంది. రగ్బీ 7ఎస్ ఫార్మాట్‌లో జరిగే ఈ లీగ్‌లో ప్లేయర్ల ప్రదర్శన మెరుగు పర్చడం, ఆటగాళ్ల ప్రొఫైల్స్‌ను అభివృద్ధి చేయడంలో ఈ సంస్థ సహకరించనుంది. ఈ కార్యక్రమంలో ఇండియన్ రగ్బీ ఫుట్‌బాల్ యూనియన్ అధ్యక్షుడు రాహుల్ బోస్, జీఎంఆర్ స్పోర్ట్స్ సీఈవో సత్యం త్రివేది, క్యాప్‌జెమిని సీఈవో అశ్విన్ పాల్గొన్నారు.

## సుచి స్థానంలో రాధాయాదవ్.. ఇంగ్లండ్ సిరీస్‌కు భారత జట్టు ఎంపిక




ముంబై: ఇంగ్లండ్ పర్యటన కోసం భారత మహిళల క్రికెట్ జట్టును బీసీసీఐ ప్రకటించింది. ఈనెల 28 నుంచి మొదలయ్యే సిరీస్‌లో టీమ్‌ఇండియా, ఇంగ్లండ్ మధ్య ఐదు టీ20 మ్యాచ్‌లు, 3 వన్డేలు జరుగ నున్నాయి. ఇందు కోసం బోర్డు మహిళా సెలెక్షన్ కమిటీ వేర్వేరు జట్లను ఎంపిక చేసింది. ఇటీవలే శ్రీలంకతో సిరీస్ ఆడి గాయపడ్డ యువ క్రికెటర్ సుచి ఉపాధ్యాయ స్థానంలో సీనియర్ ఆల్‌రౌండర్ రాధాయాదవ్‌ను జట్టులోకి తీసుకున్నారు. ఇంగ్లండ్‌తో సిరీస్‌కు ముందు బెంగళూరులోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో నిర్వహించిన సన్నాహక క్యాంప్‌లో సుచి గాయపడిందని బోర్డు ఒక ప్రకటనలో పేర్కొంది.



## ఆ పాన్ ఇండియా స్టార్ కోసం.. ప్రభాస్‌కు బై బై చెప్పిన దీపిక పదుకొనే

అల్లు అర్జున్ కోసమే ప్రభాస్ సినిమాను దీపిక పదుకొనే వదిలేసారా..? సందీప్ రెడ్డి వంగతో అసలు గొడవకు కారణం కూడా అదేనా..? ప్రభాస్ కంటే అల్లు అర్జున్ సినిమాకే దీపిక ఎక్కువ ఇంపారెన్స్ ఇచ్చారా..? మొన్నటి వరకు ఇవి కేవలం అనుమానాలు మాత్రమే.. కానీ ఇప్పుడొచ్చిన సాక్ష్యం చూసాక ఇదే నిజమేమో అనిపిస్తుంది. ప్రభాస్, దీపిక, బన్నీ.. అసలు ఈ ముగ్గురి మధ్య కనెక్షన్ ఏంటి..? అల్లు అర్జున్, ప్రభాస్.. ఇద్దరితో ఒకేసారి నటించే అవకాశం వస్తే ఎవరితో నటిస్తారని ఎవరైనా హీరోయిన్‌ను అడిగితే ఏం చెప్తారు చెప్పండి..? అమ్మో చెప్పడం కష్టమే.. ఇద్దరూ ప్యాన్ ఇండియానే కదా.. డేట్స్ అడ్జస్ట్ చేస్తాలెండీ ఇద్దరితో నటిస్తా అంటారు. కానీ దీపికకు మాత్రం ఆ కన్ఫ్యూజన్ లేదు. మరో అనుమానం లేకుండా అల్లు అర్జున్ సినిమానే సెలెక్ట్ చేసుకున్నారీమే. అట్లీ, అల్లు అర్జున్ సినిమాలో దీపిక హీరోయిన్‌గా నటిస్తున్నారు.. వీడియోను కూడా విడుదల చేసారు మేకర్స్. ఇందులో సూపర్ ఉమెన్‌గా నటించబోతున్నారు దీపిక. అంతేకాదు ఇందులో ఆమెకు యాక్షన్ సీక్వెన్సులు చాలానే ఉండబోతున్నాయని వీడియోలోనే తెలిసిపోతుంది. స్పిరిట్ కంటే ఇందులోనే తనకు ఎక్కువ ఇంపార్టెన్స్ ఉంటుందనే ఉద్దేశంతోనే అట్లీ సినిమాకు దీపిక ఒటేసినట్లు అర్థమవుతుంది. అల్లు అర్జున్ సినిమాను ఊహించిన దానికంటే భారీగా ప్లాన్ చేస్తున్నారు దర్శకుడు అట్లీ. సైన్స్ ఫిక్షన్ కాదు.. దానికి మించి ఉండబోతుందని అనౌన్స్‌మెంట్ వీడియోలతో అర్థమవుతుంది. ఇందులో దీపికతో పాటు మృణాళ్ ఠాకూర్, జాన్వీ కపూర్ కూడా నటిస్తున్నారని తెలుస్తుంది. వాళ్ల వీడియోలు కూడా త్వరలోనే రానున్నాయి. 600 కోట్లతో ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు అట్లీ.



## సరికొత్త రోల్ లో లేడీ సూపర్ స్టార్.. ప్రతి సీన్ ఓ క్లైమాక్స్

స్టార్ హీరోల సినిమాల అయినా తన క్యారెక్టర్‌కు ఇంపార్టెన్స్ ఉంటేనే ఓకే చెబుతున్నారు లేడీ సూపర్ స్టార్ నయనతార. ప్రజెంట్ ఓ పాన్ ఇండియా మూవీలో నటిస్తున్న ఈ బ్యూటీ... ఆ సినిమాలో తన కెరీర్‌లో ఇంత వరకు చేయని ఓ డిఫరెంట్ రోల్‌లో కనిపించబోతున్నారు..? లేడీ సూపర్ స్టార్ ట్యాగ్‌కు పర్ఫెక్ట్ జస్టిఫికేషన్ ఇస్తున్నారు స్టార్ హీరోయిన్ నయనతార. స్టార్ హీరోల సినిమాల అయినా తన క్యారెక్టర్‌కు ఇంపార్టెన్స్ ఉంటేనే ఓకే చెబుతున్నారు లేడీ సూపర్ స్టార్ నయనతార. ప్రజెంట్ ఓ పాన్ ఇండియా మూవీలో నటిస్తున్న ఈ బ్యూటీ... ఆ సినిమాలో తన కెరీర్‌లో ఇంత వరకు చేయని ఓ డిఫరెంట్ రోల్‌లో కనిపించబోతున్నారు..?లేడీ సూపర్ స్టార్ ట్యాగ్‌కు పర్ఫెక్ట్ జస్టిఫికేషన్ ఇస్తున్నారు స్టార్ హీరోయిన్ నయనతార. ఓ వైపు కమర్షియల్ సినిమాల్లో నటిస్తూనే మరో వైపు లేడీ ఓరియంటెడ్ సినిమాలతోనూ బిజీగా ఉన్నారు.అదే సమయంలో స్టార్ హీరోల సినిమాల్లో కీ రోల్స్‌తో ఆకట్టుకుంటున్నారు. ఆ మధ్య చిరంజీవి హీరోగా తెరకెక్కిన గాడ్ ఫాదర్ సినిమాల్లో పవర్ ఫుల్ సిస్టర్ రోల్‌లో కనిపించారు నయన్. ఆ క్యారెక్టర్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇప్పుడు సెట్స్ మీద ఉన్న టాక్సిక్ విషయంలోనూ అలాంటి ప్రయోగమే చేయబోతున్నారు ఈ బ్యూటీ. టాక్సిక్‌లో లేడీ గ్యాంగ్‌స్టర్‌గా కనిపించబోతున్నారట నయనతార. డ్రగ్స్ మాఫియా నేపథ్యంలో 1940 నాటి కథతో తెరకెక్కుతున్న ఈ సినిమాలో యష్ హీరోగా నటిస్తున్నారు. యష్ క్యారెక్టర్‌కు ఈక్వల్‌గా ఉండే మరో పవర్ ఫుల్ రోల్‌లో నయనతార నటిస్తున్నారు. ఈ సినిమాతో నయన్ రేంజ్ మరింత పెరుగుతుందంటున్నారు ఫ్యాన్స్.



Edited Printed Published and Owned by SOYINENI MAHESH, RNI Reg no. APTEL/2001/5268 printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020